




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY










SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 331 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శనివారం 20 జూలై 2024 పేజీలు : 12 వెల : 2/-


# 2029లో కూటమికి భలే ఛాన్స్!



- జగన్‌పై ఫిర్యాదులు.. బాబుకు గెయిన్ ఎంత..?
- 2029 నాటికి త్యాగాలు చేయాల్సి ఉంటుందా?
- అసెంబ్లీకి మరో 50 పార్లమెంటుకు మరో 5 స్థానాల వరకు పెరిగే అవకాశం
- ఎంపీలకు చంద్రబాబు కీలక బాధ్యత ..!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కొందరు నాయకులకు అవకాశం చిక్కలేదు. మరికొందరు సీనియర్లే అయినా.. పోటీ చేసేందుకు టికెట్ల సమస్య కూడా వచ్చింది. దీంతో చంద్రబాబు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ.. అందరినీ మెప్పించి.. ఆయన రాజకీయంగా జగన్‌పై పైచేయి సాధించారు. అయితే.. వచ్చే రోజుల్లోనూ ఇలాంటి పరిస్థితి ఉంటుందా? 2029 నాటికి కూడా.. త్యాగాలు చేయాల్సి ఉంటుందా? అంటే.. అలా లేదు. ఎందుకంటే.. రాష్ట్రంలో విభజన చట్టం ప్రకారమే కాకుండా.. కేంద్రం ప్రతి 15-20 ఒకసారి చేస్తున్న నియోజకవర్గాల పునర్ విభజన ప్రకారం.. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు మిగతా 2లో..

## కూటమి ప్రభుత్వంలో పవన్ పాత్ర ఏంటి?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాత్ర పరిమితమా? అపరిమితమా? అనే ప్రశ్న తెరమీదికి వచ్చింది. దీనిపై ఎవరి యాంగిల్‌లో వారు సమాధానం చెబుతున్నారు. కానీ, వాస్తవం ఎలా ఉన్నా.. పవన్ అనుసరిస్తున్న తీరు.. స్పందిస్తున్న తీరు చూస్తే మాత్రం.. తనకు తానే కొన్ని రేఖలు గీసుకుని ఆ హద్దుల్లోనే ఉండి మిగతా 2లో..

## నిమిత్తమాత్రుడిగా ప్రధాని నరేంద్రుడు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీ సీఎం చంద్రబాబు వర్సెస్ జగన్.. మధ్య పొలిటికల్ వార్ సైలెంట్‌గా నడుస్తోంది. ఎన్నికలకు ముం దు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఇక, ఇప్పుడు ఒకరి పాలనపై ఒకరు విమర్శలు చేసుకుం టూ.. లెక్కలు తీస్తున్నారు. తాజాగా చంద్రబాబు నాలుగు రోజుల కిందట కేంద్రానికి ఎద్ద నివేదికే అందించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన దమనకాండ ఇదే! అంటూ నివేదికలు సమర్పించారు. అంతేకాదు.. శ్వేత పత్రాలు విడుదల చేసి.. వాటిని కూడా నివేదిక రూపంలో కేంద్రానికి స్వయంగా మిగతా 2లో..

## బాబాయ్ హత్యపై ప్రధానికి లేఖ రాయి జగన్ ?

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో అధికార బదిలీ జరిగి నెల దాటేసింది. ఇటీవల కాలంలో తమ పార్టీకి చెందిన నేతలపై దాడులు జరుగుతున్నాయంటూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన ఉదంతాల సంగతి ఎలా ఉన్నా వినుకొండలో జరిగిన పాతకక్షలతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులమటం.. తాను ముఖ్యమంత్రిగా ఉన్న వేళలో వినుకొండలో పెరిగిన గ్యాంగ్ వార్ మీద కనీస చర్యలు తీసుకోని వైసీపీ అధినేత ఈ రోజున అందుకు భిన్నమైన వాదనను వినిపించటం గమనార్హం. ఇదంతా మిగతా 2లో..



## కంటికి కానరాని కమ్యూనిస్టులు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఒకప్పుడు ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా.. మేమున్నామంటూ.. ఎర్ర జెండాలతో వాలిపోయే వారు కమ్యూనిస్టులు. ఉద్యమాలు, ధర్నాలు అంటూ పెద్ద మిగతా 2లో..

## ఏపీలో రాష్ట్రపతి పాలన అవసరముంది

**జగన్ సంచలన డిమాండ్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలంటూ మాజీ సీఎం వైసీపీ అధినేత జగన్ సంచలన డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలన్నర రోజులే అయింది. అయితే రాష్ట్రమంతా మిగతా 2లో..





ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో వినియోగంలోకి రాని అదనపు గదులు 4

భారీ వర్షంతో స్తంభించిన జన జీవనం 4

## సాయిరెడ్డి ఒంటరి పోరాటం ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీలో నంబర్ టూగా ఉంటూ వచ్చిన వి విజయసాయిరెడ్డి ప్రభ నెమ్మదిగా కరిగిపోతోందా అన్న చర్చ మొదలైంది. ఆయన ఒకనాడు జగన్ కి సర్వస్వంగా ఉండేవారు. జగన్ తో పాటు పదహారు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించి వచ్చిన విజయసాయిరెడ్డి 2019లో వైసీపీని అధికారంలోకి తీసుకుని రావడంతో అత్యంత కీలకమైన భూమిక పోషించారు. అటువంటి ఆయన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉత్తరాంధ్రాలో రీజనల్ కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు. మూడేళ్ళ పాటు ఉన్న తరువాత 2022లో ఆయనను తప్పించి వైవీ సుబ్బారెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించారు. దాని వెనక మిగతా 2లో..

## అయిదు రోజుల అసెంబ్లీ బడ్జెట్ తోనే !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ అసెంబ్లీ అయిదు రోజుల పాటు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశాలకు ముహూర్తం ఖరారు అయింది. ఈ నెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. ఈ నెల 26 దాకా జరుగుతాయని అంటున్నారు. ఇక ఈసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెడతామని తొలుత కూటమి ప్రభుత్వం అనుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. దాని మీద వైసీపీ నుంచి విమర్శలు వచ్చాయి. పూర్తిస్థాయి బడ్జెట్ ని ప్రవేశపెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి పేర్ని నాని ఘాటు విమర్శలు చేశారు. ఒకవేళ ఓటాన్ అకౌంట్ పెడితే విపక్షం విమర్శలకు తోడు జనంలోకి సైతం తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆలోచించారో ఏమో తెలియదు కానీ పూర్తి బడ్జెట్ కే ప్రభుత్వం మొగ్గు చూపుతోంది అని అంటున్నారు. దాంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎనిమిది నెలలకు గానూ పూర్తిస్థాయి బడ్జెట్ ని ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ లో ఏముంటుందో అన్నది చూడాల్సి ఉంది. తొలిసారి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ని ప్రవేశపెడుతున్నారు. మరో వైపు బడ్జెట్ మిగతా 2లో..

## పిఠాపురంలో వర్మ జోరు!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

పిఠాపురం నుంచి ఏపీలో ఎన్నికల వేళ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు మారుమోగిన సంగతి తెలిసిందే. ఆయన టీడీపీ నుంచి టికెట్ ని ఆశించారు. అయితే అనూహ్యంగా అది పవన్ కి పొత్తులో వెళ్లిపోయింది ఆనాడు వర్మ అనుచరులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు, నిరసనలతో మరోసారి ఏపీని ఆకట్టుకున్నారు. మొత్తానికి చంద్రబాబు మిగతా 2లో..

## కేసీఆర్ సారు ? టార్గెట్ పదహారు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**



తెలంగాణా రాజకీయం వేడెక్కుతోంది. పూర్తి స్థాయి బడ్జెట్ సమావేశాలు ఈ నెల 23 నుంచి మొదలు కాబోతున్నాయి. ఇక కాంగ్రెస్ ఒక డెడ్ లైన్ పెట్టు మిగతా 2లో..

## జగన్‌తో ఉన్నంతవరకే షర్మిల రాజకీయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

జగన్‌ను తిట్టినంతవరకు.. జగన్ పాలనను ఏకేసినంత వరకు మాత్రమే షర్మిలకు మీడియా కానీ.. ఇతర రాజకీయ నాయకులు కానీ.. దన్నుగా ఉంటారు. ఏపీ మిగతా 2లో..

## కర్ణాటక ఎఫెక్ట్.. కూటమికి వరమేనా..?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పొరుగు రాష్ట్రంలో తలెత్తే సమస్య.. పక్క రాష్ట్రాలకు వరంగా మారుతున్నాయి. అదేసమయంలో కొన్ని రాష్ట్రాలు నష్టపోతున్నాయి కూడా. ఉదాహరణకు తెలంగాణలో ఉచిత బస్సు సౌకర్యం వచ్చిన తర్వాత.. ఏపీకి కూడా ఆదాయం తగ్గిపోయింది. చిత్రంగా ఉన్నా నిజం. ఎందుకంటే.. ఏపీకి రావాలని అనుకున్న తెలంగాణ ప్రజలు.. ఏపీ సరిహద్దుల వరకు.. వేర్వేరు బస్సుల్లో ఉచితంగా వచ్చి..అక్కడనుంచి ఏపీ బస్సులు ఎక్కుతున్నారు. దీంతో సుమారు 250 కిలో మీటర్ల రేడియస్‌లో ఏపీ ఆర్టీసీకి ఆదాయం పోయింది. అదేవిధంగా కర్ణాటకలోనూ మిగతా 2లో..



(మొదటిపేజీ తరువాయి)

## 2029లో కూటమికి

పెరగనున్నాయి. ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అదేవిధంగా 25 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. ఇవి.. జనాభా ప్రాతిపదికన.. పెరగనున్నాయి. అసెంబ్లీకి మరో 50 మంది నాయకుల సంఖ్య పెరుగుతుంది. అదేవిధంగా పార్లమెంటుకు మరో 5 స్థానాల వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో వచ్చే ఎన్నికల నాటికి నాయకులకు చేతి నిండా సీట్లు లభిస్తాయి. అయితే.. ఈ పరిణామం.. టీడీపీకి కలిసి వస్తున్నా.. అదే జరిగితే.. జనసేన పార్టీకి అభ్యర్థుల కొరత ఉంటుంది. నిజానికి ఇప్పటికీ జనసేన పార్టీకి పెద్దగా నేతలు లేరు. అందుకే గత ఎన్నికల్లో చాలా చోట్ల టీడీపీ నేతల్ని చేర్చుకుని టిక్కెట్లు ఇవ్వాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ పార్టీలో ఉన్న అవకాశాల్ని ముందుగా అందిపుచ్చుకోవడానికి చాలా మంది రెడీ అవుతున్నారు. ఇక, బీజేపీ పరిస్థితి కూడా ఇలానే ఉంది. బీజేపీకి కూడా రాష్ట్ర వ్యాప్తంగా బలమైన అభ్యర్థులు ఎవరున్నా రంటే.. పట్టుమని 20 మంది లోపే ఉన్నారు. వీరిలోనూ గెలుపు గుర్రం ఎక్కేవారు 50 శాతం మంది మాత్ర మే ఉన్నారు. ఇప్పుడంటే.. జగన్ వ్యతిరేక పవనాల్లో గెలిచేసినా.. వచ్చే ఎన్నికల నాటికి పెరగనున్న సీట్లు , ప్రభుత్వ వ్యతిరేకత వంటివి లెక్కలు వేసుకుంటే.. బీజేపీకి కూడా బలమైన నాయకత్వం కావాల్సి ఉంటుంది. కాబట్టి.. వచ్చే నాలుగేళ్లలో అయినా.. నాయకులను పెంచుకునే దిశగా అడుగులు వేయాలని చెబుతున్నారు.

జగన్‌పై ఫిర్యాదులు.. బాబుకు గెయిన్ ఎంత..?

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌పై.. కేంద్రానికి ఫిర్యాదులు చేసినట్టు స్వయంగా టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆయన తాజాగా ఢిల్లీ పర్యటనకు వెళ్లిన గంటలోనే ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. వైసీపీ చేసిన అకృత్యాలు, విధ్వంసాలు, దారుణాలు.. దోపిడీని కూడా కేంద్రానికి వివరించానంటూ.. ప్రకటించారు. అదేసమయంలో జగన్ పాలనలో వివిధ శాఖల పరిస్థితిపై కూడా.. శ్వేత పత్రాలను కేంద్రానికి కూడా సమర్పించానని చెప్పారు. ఇవన్నీ.. కేంద్ర హోం శాఖ మంత్రికి స్వయంగా చంద్రబాబు వివరించారు. శ్వేతపత్రాల తాలూకు నివేది కలు కూడా ఇచ్చారు. ఇంత వరకు బాగానే ఉంది. మరి ఇది చంద్రబాబుకు వ్యక్తిగతంగా కానీ.. రాష్ట్రానికి కానీ.. ఏమేరకు మేలు చేస్తుందనేది ప్రశ్న. ఎందుకంటే.. చంద్రబాబు చెప్పిన లెక్క ప్రకారం.. రాష్ట్రంలో ఖజానా జీరో అయిపోయింది. లావొక్కింతయు లేదు.. అన్నట్టుగా చంద్రబాబు కేంద్రంపైనే భారం వేసేశారు. అయితే.. దీనిని కేంద్రం ఏమేరకు సానుకూలంగా తీసుకుంటుందనేది చూడాలి. అయితే.. ఇక్కడే కొన్ని ప్రశ్నలు వస్తున్నాయి. సహజంగానే తమపై ఆధారపడుతున్నారని తెలిస్తే.. మోడీ సర్కారు సదరు రాష్ట్రంపై పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తుంది. గతంలో జగన్ సర్కారును కూడా మోడీ ప్రభుత్వమే ఆడించింది. అడ్డమైన చట్టాలను అమలు చేయాలని.. ఆదేశించింది. అంతేకాదు.. చెత్తపై పన్నులు వేయాలని ఒత్తిడి చేసింది. రైతులు వాడే విద్యుత్‌కు మీటర్లు పెట్టాలని సూచించింది. అప్పుడు కానీ.. తాము ఆర్థికంగా మద్దతు ఇవ్వబోమని చెప్పింది. దీంతో సంక్షేమ పథకాలను అమలు చేయాల్సి ఉన్న దరిమిలా.. జగన్ ఒప్పుకొన్నారు.

ఎంపీలకు చంద్రబాబు కీలక బాధ్యత ..!

సాధారణంగా రాష్ట్రానికి సంబంధించి అంశాలపై ఎమ్మెల్యేలకు ఎక్కువగా బాధ్యత ఉంటుంది. కేంద్రం నుంచి నిధులు తెచ్చే విషయంలో ఎంపీలకు బాధ్యత ఉంటుంది. అయితే.. తాజాగా సీఎం చంద్రబాబు తన ఎమ్మెల్యేలు తాను కాకుండా 134 మందిని పక్కన పెట్టేసి.. రాష్ట్రానికి సంబంధించిన ఓ కీలక బాధ్యతను ఎంపీలపై పెట్టారు. ఇదేమీ కేంద్రానికి-రాష్ట్రానికి ముడిపెట్టిన విషయం కాదు. కేవలం రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారమే. మరి ఆయన ఎందుకలా ? చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం కూటమి సర్కారు సూపర్-6 పథకాలను అమలు చేయాల్సి ఉంది. వీటిలో పింఛన్ల పెంపుదలను మాత్రం అమలు చేశారు. వచ్చే నెల 1న కూడా అమలుకు రెడీ అయ్యారు. కానీ, అసలైన పథకాలు ఇంకా ప్రారంభం కాలేదు. ఇవన్నీ.. భారీ ఎత్తున నిధులతో కూడి ఉన్నాయి. అమ్మకు వందనం, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.20 వేలు, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ. 1500 చొప్పున ప్రతినెలా అందించడం, ఇక, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3000 చొప్పున ఇవ్వాల్సి ఉంది. కానీ, వీటికి ప్రభుత్వం దగ్గర నిధులులేవు.

## పవన్ పాత్ర ఏంటి?

పోతున్నారనే భావన వ్యక్తమవుతోంది. పలు కారణాలు వీటిని నిజం చేస్తున్నాయి కూడా. ప్రస్తుతం కేంద్రంలోనూ జనసేన భాగస్వామిగానే ఉంది. ఇద్దరు ఎంపీలు ఉన్నారు. వీరిద్దరూ కూడా.. మోడీ సర్కారుకు మద్దతుగా ఎన్డీయే కూటమిలో ఉన్నారు. అయితే.. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో చంద్రబాబు ఏపీకి రావాల్సిన అంశాలు.. నిధుల అంశాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్తున్నారు. ఈ విషయంలో పవన్ కూడా.. స్పందించాలని .. స్పందిస్తారని అందరూ అనుకున్నారు. కానీ, ఆయన ఇప్పటి వరకు బడ్జెట్కు సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. రాష్ట్రంలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిణామాల సమయంలో డిప్యూటీ సీఎంగా పవన్ స్పందించకపోవడాన్ని ఆయన గీసుకున్న గీతల్లో ఈ అంశం లేదేమో.. అనే భావనను కలిగిస్తోంది. విశాఖలో వెలుగు చూసిన ఎర్రమట్టి(భీమిలి నియోజకవర్గం) దిబ్బల వ్యవహారం.. గత మూడు నాలుగు రోజులుగా రాష్ట్రంలో హాట్ టాపిక్ అయింది. ఈ మట్టి దిబ్బలను చదును చేస్తున్నారని.. ఇవి ప్రకృతి సిద్ధంగా ఏర్పడినవని పేర్కొంటూ.. పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వాస్తవానికిఈ విషయాన్ని వెలుగు లోకి తీసుకు వచ్చింది... జనసేన నాయకుడు బొలి శెట్టి సత్యనారాయణ. అయితే.. ఈ విషయంలో పవన్ స్పందించాల్సి ఉన్నా.. అత్యంత వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తున్నారు. ఇలా.. అనేక విషయాల్లో పవన్ మౌనంగా ఉండడాన్ని చూస్తే.. కూటమి సర్కారులో ఆయన పరిమిత పాత్రనే కొరుకుంటున్నారనే భావన వ్యక్తమవుతోంది.

## ప్రధాని నరేంద్రుడు

ఇచ్చారు. గత జగన్ సర్కారు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ఇక, ఓరల్‌గా చెప్పాల్సినవి కూడా చెప్పుకొచ్చారు. అంటే.. మొత్తంగా జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన విధ్వంసాలు.. ఇతర ఆర్థిక వ్యవహారాలను చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. ఇక, ఇప్పుడు జగన్ వంతు వచ్చింది. ప్రధాని మోడీకి ఆయన లేఖ సంధించారు. 3 పేజీల లేఖలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను జగన్ వివరించారు. దీనిలో 40 రోజుల కూటమి పాలనలో రాష్ట్రంలో జరిగిన ఘటనలు ఇవే అంటూ.. ఆయన ఓలిస్టును కూడా పేర్కొన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టిన కేవలం నెల రోజుల్లోనే 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపై హత్యాయత్నం జరిగింది. అధికార టీడీపీ నేతల వేధింపులు భరించలేక.. 35 మంది ఆత్మహత్య చేసుకు న్నారు. 560 మందికి చెందిన ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారు. 490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. 2700 వైసీపీ సానుభూతి పరుల కుటుంబాలు గ్రామాలు వదిలి పెట్టి వెళ్లిపోయారు. అదనంగా 1050 విధ్వంసాలు జరిగాయి. దీనిని బట్టి రాష్ట్రం శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది అని ప్రధానికి రాసిన లేఖలో జగన్ పేర్కొన్నారు.

## లేఖ రాయి జగన్ ?

పక్కన పెడదాం. నిజంగానే జగన్ చెప్పినట్లుగా తెలుగుదేశం మూకలు కలిసి తమ పార్టీకి చెందిన వ్యక్తిని హత్య చేశాడనే అనుకుందాం. హత్యకు గురైన రషీద్ నేర చరిత్ర ఏంటి? హత్య చేసిన జిలానీకి అతగాడికి ఉన్న వైరం ఏమిటి? ఇలాంటి విషయాల మీద కూడా జగన్ మాట్లాడాలి కదా? తమ కార్యకర్త హత్యకు గురయ్యారన్నంతనే బెంగళూరు నుంచి హుటాహుటిన విజయవాడకు వచ్చిన జగన్.. తర్వాతి రోజే వినుకొండకు వెళ్లి పరామర్శల ప్రోగ్రాం పెట్టుకోవటాన్ని తప్పు పట్టలేం. వ్యక్తి ఎలాంటి వాడైనా..తమ పార్టీకి పని చేసే వాడైనప్పుడు.. అతడ్ని హత్య చేసినప్పుడు.. వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ సిద్ధం కావటాన్ని తప్పు పట్టలేం. కార్యకర్త హత్య విషయంలోనే ఇంత వేగంగా స్పందించిన జగన్.. తన సొంత బాబాయ్ ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు.. అంతే వేగంగా ఎందుకు స్పందించలేదు? తన ఇంటి మనిషి.. తన తండ్రికి స్వయాన సోదరుడైన బాబాయ్ ను అత్యంత కిరాతకంగా.. ఇంట్లోనే చంపేసిన ఉదంతంపై ఇదే జగన్ ఎంత వేగంగా రియాక్టు కావాలి? అందునా.. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రిగా తనకున్న విశేష అధికారాలతో నిందితుల్ని.. వారి కుట్రల్ని బట్టబయలు చేసి.. వారికి కఠిన శిక్షపడేలా చేయాలి కదా? కానీ.. అలాంటిదేమీ ఎందుకు జరగలేదు? కార్యకర్తతో పోలిస్తే.. సొంత బాబాయ్ అంత తక్కువా? ఆయన మరణంపై జగన్ తీసుకున్న చర్యలేంటి? ఈ రోజున ఏపీలో హింస జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. తప్పు లేదు. ఆ హక్కు ఒక రాజకీయ పార్టీ అధినేతగా జగన్ కు ఉంటుంది. దాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. కానీ.. ఇక్కడే మరో విషయాన్ని ప్రస్తావించాలి. తన సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని అత్యంత దారుణంగా.. కిరాతకంగా.. నానా హింసలు పెట్టి చంపేసిన ఉదంతంపై విచారణను వేగంగా జరిపించాలని కోరుతూ ప్రధానమంత్రి మోడీకి తాను ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల లో కానీ.. అధికారం చేజారిన తర్వాత కానీ ఎందుకు రాయట్లేదు? దాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తీరుబడిగా ఉన్న ఈ సమయంలో అయినా తన బాబాయ్ హత్య కేసు సంగతి త్వరగా తేల్చాలని ఎందుకు కోరటం లేదు? బాబాయ్ కంటే వినుకొండ రోడ్డు మీద పాత కక్షలతో హత్యకు గురైన పార్టీ కార్యకర్తే ఎక్కువా జగన్ కు? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. వివేకా హత్య అంశాన్ని ప్రధాని మోడీకి ఎప్పుడైనా లేఖ రాశారా? అంటూ ఏపీ హోం మంత్రి అనిత అడిగిన ప్రశ్నలోనూ అర్థముంది. వివేకా హత్య విషయంలో స్పందించేందుకు నానా తాత్సారం చేసే జగన్.. మిగిలిన విషయాల్లో మాత్రం జెట్ స్పీడ్ తో ఎందుకు రియాక్టు అవుతున్నట్లు? ఈ ప్రశ్నలకు జగన్ కాస్తంత క్లారిటీ ఇస్తే బాగుండు.

## కమ్యూనిస్టులు

ఎత్తున ఉద్యమించే వారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ కొంత మేరకు కదలిక వచ్చి.. మార్పుల దిశగా అడుగులు వేసేవారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో కూరగాయల ధరలు పెరిగిపోయాయి. నిత్యావసరాల వస్తువుల ధరలు మండిపోతున్నాయి. సాధారణ ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వం స్పందిస్తున్నా.. ఆశించినంత మేరకు అయి తే.. పనులు జరగడం లేదు. ప్రధానంగాపేదలు అయితే.. నిజంగానే ఒక పూట తింటే రెండో పూట పస్తు ఉండే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో కమ్యూనిస్టులు స్పందిస్తారని అందరూ ఆశిస్తారు. తద్వారా దళారులకు ఒకింత భయం ఉండి.. ధరలు దిగివచ్చేందుకు అవకాశం ఉంటుంది. కానీ, కమ్యూనిస్టు కామ్రేడ్‌లు మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఇక, గత వారంలో ఏకంగా ఆరుగురు చిన్నా రులపై అఘాయిత్యాలు జరిగాయి. అభంశుభం ఎరుగని చిన్న పిల్లలపై దాడులు, దారుణాలు చోటు చేసుకున్నాయి.

## అవసరముంది

రావణ కాష్టంగా చేశారు అని అంటూ జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన తరువాత జగన్ అక్కడే ప్రెస్ మీట్ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదని అన్నారు. టీడీపీ నేతలకు అధికారం ఇచ్చింది ఎందుకు అంటే వైసీపీ నేతలను ఏమైనా చేయడానికే అన్న నీచ సంస్కృతికి తెర తీశారు అన్నారు. గత 45 రోజులలో 36 హత్యలు తమ పార్టీ వారి మీద జరిగాయని అన్నారు. అలాగే 300 మంది మీద హత్యా యత్నం జరిగిందని అన్నారు. వేయి మంది మీద దాడులు జరిగితే 560 ప్రైవేట్ ఆస్తులను మరో వేయికి పైగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు అని అన్నారు. ఇదేమని అడిగితే వైసీపీ వారి మీదనే దొంగ కేసులు పెడుతున్నారని జగన్ మండిపడ్డారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ లేనందున రాష్ట్రపతి పాలన పెట్టమని కేంద్రాన్ని కోరుతామని జగన్ స్పష్టం చేసారు. ఈ నెల 24న ఢిల్లీలో వైసీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ కలసి నిరసన కార్యక్రమం చేపడతారు అని ఆయన చెప్పారు. ఏపీలో జరుగుతున్న దాడులతో పాటు శాంతిభద్రతల లోపం గురించి దేశమంతా తెలిసేలా ఈ నిరసన కార్యక్రమం ఉంటుదని జగన్ అన్నారు. దాని కంటే ముందు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించే సమయంలోనే అడ్డుతగులుతామని జగన్ చెప్పరు. . రాష్ట్రంలో శాంతి భద్రతలపై గవర్నర్ ని కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వేటినీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. అయితే వీటన్నింటి నుంచి దృష్టి మరల్చేందుకు ప్రజల్లో భయాందోళనలు సృష్టించే కార్యక్రమాలకు తెరలేపారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు ఇలా దాడులు చేస్తూ, అన్యాయాలు చేస్తూ దిగజారిన రాజకీయాలు చేస్తున్నారని దానిని తాము సమర్థంగా అడ్డుకుంటామని జగన్ అన్నారు. రైతన్నకు భరోసా పథకం ఏదీ అని ఆయన ప్రశ్నించారు. అలాగే తల్లికి వందనం అని ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పిన చంద్రబాబు ఆ ఊసే మరచారు అని అన్నారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఏమి చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో పాటు రాష్ట్రపతిని కూడా కలసి ఏపీలో జరుగుతున్న రాజకీయ దాడుల గురించి ప్రస్తావిస్తామని ఏపీలో దెబ్బ తిన్న లా అండ్ ఆర్డర్ ని పునరుద్ధరించేలా రాష్ట్రపతి పాలన పెట్టాలని కోరుతామని జగన్ అన్నారు.

## వర్మ జోరు!

సర్దిచెప్పడంతో వర్మ జనసేన గెలుపునకు పూర్తిగా సహకారం అందించారు. ఇక ఎన్నికలు ముగిసాయి. జనసేన భారీ మెజారిటీతో గెలిచింది. అయిఎత వర్మకు ఇచ్చిన హామీ మాత్రం నెరవేరలేదు అని అంటున్నారు. ఎమ్మెల్సీగా వర్మకు తొలి విడతలోనే చాన్స్ ఇస్తారని అనుకుంటే అది కాస్తా కడప జిల్లాకు చెందిన సి రామచంద్రయ్యకు వెళ్ళిపోయింది. దాంతో వర్మ వర్గీయులలో నిరాశ మొదలైంది. మరో వైపు పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన ఆధిపత్యం ఎక్కువైంది. ఇలాంటి ఉక్కబోతల నడుమ వర్మ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు అని అంటున్నారు. పవన్ కంటే ముందు భారీ మెజారిటీతో పిఠాపురంలో గెలిచిన వారు వర్మ. అది కూడా ఇండిపెండెంట్ గా. దాంతో వర్మకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ నేపధ్యంలో పిఠాపురంలో తన పట్టు పోగొట్టుకోకుండా ఉండేందుకు వర్మ ఏకంగా అన్నా క్యాంటీన్ ని ప్రారంభించారు. నిజానికి టీడీపీ కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ని ఆగస్టు 15న ఏపీ అంతటా ప్రారంభిస్తుందని ప్రకటించారు. అపుడే పిఠాపురంలో సైతం డొక్కా సీతమ్మ పేరుతో కొన్ని క్యాంటీన్లను ఉప ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే హోదాలో పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారు అని ప్రచారం సాగింది. అయితే పిఠాపురంలో తొలి అన్నా క్యాంటీని ని ప్రారంభించడం ద్వారా వర్మ తనదైన పొలిటికల్ స్టెప్ తీసుకున్నారా అన్న చర్చ సాగుతోంది. ఈ విధంగా ఆయన జనసేనకు ఝలక్ ఇచ్చారా అన్న డిస్కషన్ కూడా సాగుతోంది. పిఠాపురంలో వర్మాస్ కాఫ్యా ఫౌండేషన్ ద్వారా ఈ అన్నా క్యాంటీన్ ని ప్రారంభించారు అని అంటున్నారు. ఇది ఆయన సొంత ఖర్చుతో ప్రారంభించారు. దానిని ఎవరూ తప్పు పట్టేందుకు లేదు కానీ టైం టైమింగ్ తో వర్మ ఇలా చేయడం పట్లనే హాట్ హాట్ డిస్కషన్ సాగుతోంది అని అంటున్నారు.

## సాయిరెడ్డి ఒంటరి పోరాటం ?

వైసీపీలో విజయసాయిరెడ్డి అంటే పడని వారే ఇలా హైకమాండ్ కి చెప్పి చేయించారు అని అంటారు. ఇక ఆనాటి నుంచి విజయసాయిరెడ్డికి గుర్తింపు తగ్గింది. 2024 ఎన్నికల్లో నెల్లూరు నుంచి విజయసాయిరెడ్డి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. వైసీపీ కూడా ఓటమి పాలు అయింది. ఇక వైసీపీకి 2016 నుంచి 2024 వరకూ ఎనిమిదేళ్ళ పాటు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉంటూ వచ్చిన విజయసాయిరెడ్డిని ఆ పదవి నుంచి తప్పించి ఆ బాధ్యతలు వైవీ సుబ్బారెడ్డికి ఇచ్చారు. రాజ్యసభలో వైసీపీ పక్ష నేతగా మాత్రమే ఆయన ప్రస్తుతమున్నారు. ఆరున్నర పదుల వయసులో విజయసాయిరెడ్డి ఎవరూ ఎదుర్కోని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఒక మహిళా అధికారితో ఆయన బిడ్డను కన్నారన్న ఆరోపణలు మానసికంగానే కాదు అన్ని విధాలుగా ఆయన్ని ఇబ్బంది పెడుతున్నాయి. అదే సమయంలో భూ దందా ఆరోపణలు కూడా ఆయన మీద కూటమి నేతలు చేస్తున్నారు. విశాఖలో కొద్ది రోజుల క్రితం విజయసాయిరెడ్డి మీడియా మీటింగ్ పెట్టి మరీ తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎంత దాకా అయినా పోరాడుతాను అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఆయన వైసీపీలోని కొంతమంది తనను ప్రతిపక్షంతో కలసి ఇబ్బందులకు గురి చేశారు అని కూడా హాట్ కామెంట్స్ చేశారు. ఇవన్నీ పక్కన పెడితే విజయసాయిరెడ్డికి ఈ క్లిష్ట పరిస్థితులలో పార్టీ నుంచి మద్దతు అయితే పెద్దగా రాకపోవడాన్ని అంతా చర్చిస్తున్నారు. ఆయన సైతం ఇదే విషయం మీద బాధ పడుతున్నారని అంటున్నారు. పార్టీ కోసం ఎంతో చేశామని ఈ సమయంలో తనకు సపోర్ట్ గా ఎవరూ లేకపోవడంతో ఒంటరి అయ్యామని ఫీల్ అవుతున్నారని ప్రచారం సాగుతోంది.అయితే విజయసాయిరెడ్డి మీద ఇంతటి నింద పడిన నేపథ్యంలో ఆయన తానుగా ఒంటరి పోరాటం చేయాల్సిందేనా అన్నది కూడా అంతా చర్చించుకుంటున్నారు. విజయసాయిరెడ్డి మీద ఇదే అదనుగా టీడీపీ కూటమి బాణాలను ఎక్కు పెడుతోంది. నారా లోకేష్ అయితే ఎక్స్ ద్వారా ట్వీట్ చేస్తూ విజయసాయిరెడ్డిని విమర్శిస్తే నెల్లూరు జిల్లాకే చెందిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అయితే రాజకీయాలకే విజయసాయిరెడ్డి అనర్హుడు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మరి రాజకీయంగా కష్టకాలంలో ఉన్న విజయసాయిరెడ్డి ఎలా బయటపడతారో చూడాలి. ఇదే క్రమంలో ఆయన సంచలన నిర్ణయాలు ఏమైనా తీసుకుంటారారా అన్న చర్చ కూడా సాగుతోంది.

## టార్గెట్ పదహారు

కుంది. బీఆర్‌ఎస్ నుంచి మరింత మంది ఎమ్మెల్యేలను తెచ్చి ఆ పార్టీ శాసన సభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ వ్యూహ రచన చేస్తోంది. ఇప్పటికి చూస్తే 10 మంది బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోయారు. బీఆర్ ఎస్ కి ప్రస్తుతం 28 మంది ఎమ్మెల్యేల బలం మాత్రమే ఉంది. ఇక ఒక శాసనసభా పక్షాన్ని వేరే పార్టీలో విలీనం చేసుకోవాలంటే మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు అటు నుంచి ఇటు ఫిరాయించాలి. ఆ లెక్కన చూస్తే బీఆర్‌ఎస్ కి మొత్తం 38 మంది ఎమ్మెల్యేలు అంటే అందులో మూడింట రెండు వంతులు లెక్కన చూస్తే కనుక ఆ సంఖ్య 26కు చేరుకుంటుంది. ప్రస్తుతానికి కాంగ్రెస్ వైపు 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మరో పదహారు మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి వస్తే ఇక బీఆర్‌ఎస్ శాసనసభా పక్షం విలీనం అయినట్లే. అంతే కాదు ఫిరాయింపులు చేసిన వారి మీద అనర్హత వేటు పడే ప్రసక్తే ఉండదు. మరో వైపు చూస్తే తమ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు కాబట్టి వారి మీద అనర్హత వేటు పడేలా చూడాలని బీఆర్‌ఎస్ స్పీకర్ ని కలసి ఫిర్యాదు చేసింది. వారు పార్టీ లైన్ దాటారు అని కూడా ఆరోపిస్తోంది. అయితే స్పీకర్ ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారు అన్నది పక్కన పెడితే ఈ విధంగా కొంత మంది ఎమ్మెల్యేలు వస్తే అది కచ్చితంగా ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటుకు గురి అయ్యేలా ఉంటుంది. అందుకే ఈ తలనొప్పులు ఎందుకు అని కాంగ్రెస్ వ్యూహం రూపొందిస్తోంది. దాని ప్రకారం చూస్తే మరో పదహారు మందిని కాంగ్రెస్ లో చేరిస్తే వారు హ్యాపీగా నాలుగేళ్ల పాటు అధికార పక్షం ఎమ్మెల్యేలుగానే ఉంటారు. ఏ వేటూ వారి మీద పడదు. దాంతో పాటు అసెంబ్లీలో బీఆర్‌ఎస్ బలాన్ని కూడా పూర్తిగా క్షీణింప చేయవచ్చు అన్నది ఎత్తుగడగా ఉంది. దీనికి ఈ నెల 24వ తేదీని డెడ్ లైన్ గా పెట్టుకుని కాంగ్రెస్ పనిచేస్తోంది అని అంటున్నారు. చాలా మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీ ఆహ్వానాన్ని మన్నించి ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. అనుకున్న నంబర్ వచ్చేంతవరకూ కాంగ్రెస్ ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంది. కాంగ్రెస్ తో పాటు బీఆర్‌ఎస్ లో చేరిన ఎమ్మెల్యేలు కూడా తమ మీద వేటు పడకుండా ఉండేందుకు తమ సాటి ఎమ్మెల్యేలను ఈ వైపుగా తీసుకుని వచ్చేందుకు గట్టిగానే ట్రై చేస్తున్నారు అని అంటున్నారు. ఈ నేపథ్యంలో తన పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కేసీఆర్ కి కత్తి మీద సాముగా మారింది అని అంటున్నారు మరో వైపు చూస్తే కేసీఆర్ అసెంబ్లీకి ఇప్పటిదాకా రాలేదు. ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి వెళ్లిపోయారు. ఆ తరువాత రెండు సార్లు అసెంబ్లీ సమావేశం అయినా కేసీఆర్ రాలేదు. అయితే ఈసారి అలా కాదు బీఆర్‌ఎస్ కి చావో రేవో అనేలా ఈసారి అసెంబ్లీ సెషన్ ఉంటుందని అంటున్నారు. పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకోబోతున్నారు అని అంటున్నారు. దాంతో తన పార్టీ ఎమ్మెల్యేలకు అండగా ఉండేందుకు అసెంబ్లీలో తాను నిలబడి అధికార పార్టీ మీద గర్జించేందుకు కేసీఅర్ సభకు హాజరైతే బాగుంటుంది అని అంటున్నారు. మరి కేసీఆర్ ఆలోచనలు ఎలా ఉన్నాయో తెలియదు కానీ కాంగ్రెస్ మాత్రం బీఆర్ ఎస్ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకోవాలనే దూకుడు రాజకీయం చేస్తోంది. అసలు ఇదంతా కేసీఆర్ నేర్పిందే అని అంటున్నారు.

## షర్మిల రాజకీయం

కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల రాజకీయాలు ఎంత వరకు? ఆమె దూకుడు ఎందాకా ప్రొజెక్టు అవుతుం ది? ఆమె ఏం మాట్లాడినా.. ప్రసారం చేసే ఛానళ్లు ఎన్నాళ్లు ఆమెకు దన్నుగా నిలుస్తాయి? ఎన్నాళ్లు లైవ్ ప్రసారాలు చేస్తాయి? ఎన్నాళ్లు చర్చిస్తాయి? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. దీనికి ఒకే ఒక్క ఆన్సర్ వెలుగులోకి వచ్చింది. జగన్‌ను తిట్టినంతవరకు.. జగన్ పాలనను ఏకేసినంత వరకు మాత్రమే షర్మిలకు మీడియా కానీ.. ఇతర రాజకీయ నాయకులు కానీ.. దన్నుగా ఉంటారు. ? వన్స్ ఆ గీతను దాటి.. బయటకు వచ్చి.. కూటమి సర్కారుపై విమర్శలు ప్రారంభించిన తర్వాత.. షర్మిల ను పట్టించుకునేవారు.. లైవ్ ప్రసారాలు ఇచ్చేవారు.. ఆమె గురించి చర్చించే వారు కూడా.. కనుమరుగై పోతారని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే.. ఓ వర్గం మీడియానే కొన్నాళ్లుగా షర్మిలను ప్రొజెక్టు చేసిన మాట వాస్తవం. ఆమె ఏం మాట్లాడినా.. ఫస్ట్ పేజీలు, బ్రేకింగ్ కవరేజీలు ఇచ్చాయి. దీనికి కారణం.. జగన్ సర్కారును.. ఆమె బలంగా టార్గెట్ చేయడం.. ఈ క్రమంలోనే షర్మిల ఏం మాట్లాడినా.. భారీ ఎత్తున కవరేజీ కనిపించింది. ఆమె మాటలు కూడా.. బలంగా మీడియాల్లో వినిపించాయి. అయితే.. ఇప్పుడు జగన్ పోయి.. చంద్రబాబు కూటమి సర్కారు వచ్చింది. అయితే.. ఇప్పుడు కూడా.. జగన్ తిట్టినంత వరకు.. మాత్రమే షర్మిలకు రాజకీయంగా ప్రాధాన్యం ఉండే పరిస్థితి ఏర్పడింది. తాజాగా ఆమె చంద్రబాబు ఢిల్లీ పర్యటనపై ప్రశ్నలు గుప్పించారు.

## కూటమికి వరమేనా..?

జరుగుతోంది. కర్ణాటక నుంచి ఏపీకి రావాలనుకున్న ప్రజలు కూడా.. ఇలానే అక్కడి బస్సుల్లో ఉచితంగా ఏపీ సరిహద్దుల వరకు వచ్చి.. తర్వాత ఏపీ బస్సులు ఎక్కుతున్నారు. దీంతో కూడా ఏపీ ఆదాయం పడిపోయింది. ఇలా.. ఒక రాష్ట్రంలో తీసుకునే నిర్ణయాలు.. పక్కనున్న రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ పరంపరలో ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.. ఏపీకి వరంగా మారుతుందని అంటున్నారు పరిశీలకులు.

**ఏంటీ నిర్ణయం :** కర్ణాటకలో స్థాపించిన ప్రైవేటు సంస్థలు, కార్పొరేట్ సంస్థల్లో.. ఉద్యోగాలను.. 75 శాతం మేరకు.. స్థానిక కన్నడ యువతకే ఇవ్వాలని సిద్దరామయ్య సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. దీనిపై విమర్శ లు వచ్చాక వెనక్కి తగ్గినా.. త్వరలోనే పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. ఇక, ఈ ఉత్తర్వులపై అక్కడి ప్రైవేటు సంస్థలు నిప్పులు చెరుగుతున్నాయి. ఇలా అయితే.. ఉండేది లేదన్నాయి. నోటీసులు కూడా ఇచ్చాయి. దీంతో సర్కారు వెనక్కి తగ్గింది. కానీ, ప్రైవేటు సంస్థలు మాత్రం.. సర్కారును నమ్మే పరిస్థితి లేదు. ఏ క్షణంలో అయినా.. తిరిగి 75 కాకపోయినా.. 50 శాతమైనా.. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే షరతు పెడతాయని భావిస్తున్నాయి. దీంతో పోరుగు రాష్ట్రాల వైపు.. దృష్టి పెట్టాయి. ఈ క్రమంలో ఆయా సంస్థలకు కనిపిస్తున్న రెండు రాష్ట్రాల్లో తెలంగాణ, ఏపీ ఉన్నాయి. తెలంగాణలోనూ 75 శాతం కోటా తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. దీంతో మెజారిటీ సంస్థలు ఏపీకి వచ్చే అవకాశం ఉంది. దీనిని చంద్రబాబు సర్కారు సాధ్యమైనంత వేగంగా అందిపుచ్చుకుంటే.. ఈ ఏడాదిలోనే పెట్టుబడుల క్యూ పెరగనుందని అంటున్నారు పరిశీలకులు. తాజాగా మంత్రి నారా లోకేష్ కూడా.. పెట్టుబడులు పెట్టేవారికి తాము సహకరిస్తామని ప్రకటించారు.

## బడ్జెట్ తోనే !

సెషన్ కాబట్టి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగం చేస్తారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు అయిదు రోజుల పాటు జరిగే అవకాశం ఉందని సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుఆదేశించారు. అసెంబ్లీ గ్యాలరీ లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు.అంతేగాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలని అన్నారు.ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు అలాగే మరో 9 మంది శాసన మండలి సభ్యులు రానున్నారని వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మరో వైపు గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతామని ఇప్పటికే వైసీపీ స్పష్టం చేసింది. ఆ పార్టీ అధినేత జగన్ ఇదే విషయాన్ని ప్రకటించారు. వైసీపీకి శాసనమండలి శాసనసభలతో కలుపుకుని మొత్తం 41 మందికి పైగా సభ్యులు ఉన్నారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసే ప్రసంగాన్ని అడ్డుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందని దాంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## నాణ్యత లేని చదువు

భారతదేశంలో విద్య నాణ్యతా ప్రమాణాలు దారుణంగా దిగజారుతున్నాయని ఐక్యరాజ్య సమితి బాలల సంక్షేమ విభాగం- యునిసెఫ్ తన తాజా నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు సాధారణ కూడికలు చేయలేకపోతున్నారని, సొంత భాషలో వాడుకలో ఉన్న పదాలను సైతం రాయలేకపోతున్నారని పేర్కొంది. ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులు నేటికి 95 మంది ఉంటే- అక్కడ విద్యను పూర్తి చేయకుండానే 49 శాతం మంది ఇంటిముఖం పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 6 %-% 14 సంవత్సరాల వయస్సున్న బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య గురించి 2009 నాటి విద్యాహక్కు చట్టం ఉద్ఘోషిస్తున్నా- అందరికీ విద్య అనేది ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. విద్యకు, పిల్లలకు మధ్య అంతర రేఖ అంతకంతకూ పెరగటం వెనుక అనేక సామాజిక, ఆర్థిక, భౌగోళిక కారణాలు ఉన్నాయి. ఒక్కొక్క కారణాన్ని విశ్లేషించి, అడ్డంకులను తొలగించటానికి, అవసరమైన చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. తగిన పథకాలతో, ప్రయత్నాలతో అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి. స్వాతంత్ర్యానంతర కాలంలో కొంతలో కొంత అలాంటి ప్రయత్నం జరిగి, ప్రభుత్వ రంగంలో విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. భోజన వసతి సదుపాయాలతో కూడిన విద్యాబోధన ఎందరో సామాన్య బాలబాలికలు విజ్ఞానవంతులు కావటానికి దోహదపడింది. జనాభా పెరుగుతున్నకొద్దీ అలాంటి వసతులను మరింతగా పెంచటానికి బదులు ఉన్న వాటిని మూత వేసే వినాశక విధానాలు ఇప్పుడు అమలవుతున్నాయి.. 90వ దశకం ఆరంభంలోనే మన పాలకులు తీసుకొచ్చిన ఉదార ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, ప్రయివేటు విద్యకు పాదులు తీశాయి. తగిన సదుపాయాలు కల్పించకుండా, ఏళ్ల తరబడి ఉపాధ్యాయులను నియమించకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను పాలకులు నిర్వీర్యం చేశారు. మార్కులకు, ర్యాంకులకు, మంచి భవిష్యత్తుకూ ప్రయివేటు విద్యాసంస్థలే సమర్థవంతమైనవని ఊదరగొట్టారు. తొలుత ధనిక కుటుంబాలు, తదుపరి మధ్య తరగతి కుటుంబాలూ తమ పిల్లలను ప్రయివేటుకు తరలించటంబీ చూస్తుండగానే రెండు, మూడు ప్రయివేటు విద్యాసంస్థలు కార్పొరేటు విద్యా సామ్రాజ్యాలుగా విస్తరించటం జరిగిపోయింది! చదువంటే సైన్సు, చరిత్ర, సామాజిక శాస్త్రాలు కాదనిబీ విదేశాలకు తరలించుకుపోయే ఇంజినీరింగులు, టూరిజాలే గొప్పవని విస్తారమైన ప్రచారంతో మామూలు చదువులు మసిబారిపోయాయి! మాతృభాషలో విద్యాబోధన అభ్యాసనా వికాసానికి దోహదపడుతుందని అనేక అధ్యయనాలు, నివేదికలూ అరచి గీపెట్టినా ప్రాథమిక దశలోకే ఆంగ్లమాధ్యమం ప్రవేశించేసింది! పర్యవసానంగా ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు దిగజారిపోయాయి. అవగతానికి అవకాశం ఇవ్వని భాషా మాధ్యమం, ఇంగ్లీషు వస్తే చాలునన్న సామాజిక వాతావరణం %ొ% లెక్కలు చేయడం, తప్పుల్లేకుండా రాయడం వంటి అభ్యాసాలకు గండి కొడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థల్లో స్థానిక ఉపాధ్యాయులను కాక బయటివారిని నియమించటం కూడా నష్టం చేస్తోంది. సొంత భాష, స్థానీయత లోపించటం వల్ల పాఠాలు అర్థం కాని పిల్లలు మధ్యలోనే చదువు మానేస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక విద్య కాషాయీకరణ పెరిగింది. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే పాఠాలను తొలగించి, సంకుచిత భావాలను ప్రేరేపించే అధ్యాయాలను జోడిస్తూ పోతోంది. బాలల్లో సహజంగా ఉరకలెత్తే తార్కిక శక్తికి ఊతమివ్వడం కాకుండా నిరర్థక భావోద్వేగాలతో బుర్రలను నింపే ప్రయత్నాలు సాగిస్తోంది. విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వ విద్యాలయాలను కాషాయ రాజకీయాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే- యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు ప్రాథమిక, మాధ్యమిక స్థాయుల్లోనే కాదుబీ ఉన్నత విద్యా వ్యవస్థల్లోనూ నాణ్యతా ప్రమాణాలు ఘోరంగా దిగజారిపోయే ప్రమాదం ఉంది. మేధావులు, విద్యార్థి యువజన సంఘాలు, బాధ్యతాయుతులైన పౌరులూ నాణ్యమైన విద్య కోసం గొంతెత్తాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడికక్కడ ఉపాధ్యాయ నియామకాలను జరిపి, సదుపాయాలను పెంచి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పోలవరం నిర్వాసితులకు న్యాయం దక్కేనా?

*కేంద్రంలో మో-షా 3.0, రాష్ట్రంలో చంద్రబాబు 2.0 పాలన నడుస్తున్న క్రమంలో మళ్ళీ పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితులకు దక్కాల్సిన న్యాయం గురించిన చర్చ జరుగుతున్నది. పారిశ్రామిక ప్రాజెక్టులు అయినా, నీటి ప్రాజెక్టులైనా, ప్రాజెక్ట్ పూర్తయినా, కాకున్నా నిర్వాసితుల సమస్యలు దశాబ్దాల తరబడి పరిష్కారం కావడం లేదనేది వాస్తవం. ఆదివాసీలు, పేద రైతులంటే ప్రభుత్వాలకు అంత చిన్న చూపు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో శాసన మండలిలో పిడిఎఫ్ సభ్యులుగా ఉన్న మేము పోలవరంపై ఎన్నో ప్రశ్నలు వేశాము. లఘు చర్చలు జరగాలన్నాము. కె.ఎస్. లక్ష్మణరావు ప్రాజెక్టు గురించి మాట్లాడిన ప్రతి సందర్భంలో నిర్వాసితుల సమస్యలు ఎలుగెత్తి చాటారు. పాలకపక్షం, ప్రతిపక్షం ఎవరికి వారు పోలవరంపై వారి వారి లెక్కలు, గొప్పలు చెప్పుకోవడం, తప్పుడు సమాచారాలు చెప్పడం, ప్రాజెక్టు నిర్మాణం గురించి తప్ప నిర్వాసితుల సమస్యలు పట్టించుకోలేదు. పాలకపక్షం, ప్రతిపక్షం, కేంద్ర ప్రభుత్వాలు (2004-2024) 20 ఏళ్ల కాలంలో నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.*



ఓట్ల మాటలన్నీ ఏట్లో కలిసిపోయాయి. వై.యస్. రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరు చెప్పి 'పోలవరం నా కల' అని ప్రాజెక్టు లేకుండానే కాలువలు తవ్వి వెళ్లిపోయారు. కేంద్రం నుండి ప్రాజెక్టు నిధులు రాబట్టి నిర్మాణం చేయాల్సి ఉండగా కేంద్రంతో రాజీ పడి విభజన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కొంత రాష్ట్ర నిధుల ఖర్చు చేసి 70 శాతం పూర్తి అయిపోయిందని ప్రజలను, విద్యార్థులను పోలవరం చూసిరండని పంపించారు. పోలవరం అంటేనే మా అయ్య కలని, నేనే పోలవరం పూర్తి చేస్తానని రివర్స్ టెండరింగ్ చేసి బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు ముందుకు వెళ్తున్నట్లు నమ్మబలకడంలోనే జగన్ మోహన్ రెడ్డి పాలన గడిచిపోయింది. కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. వీరి ముడుపులు పొందిన ప్రభుత్వ పెద్దలు బాగానే ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎవరైనా పోలవరం అంటే ప్రాజెక్టు నిర్మాణమేనని ప్రజలను కూడా అలాగే నమ్మిస్తున్నారు. ప్రాజెక్టు వలన ప్రయోజనం పొందే వారి గురించే గొప్పలు చెబుతున్నారు. ప్రాజెక్టు కోసం లక్షల ఎకరాల భూమి వదులుకుంటున్న ప్రజల గురించి, వారి న్యాయమైన పరిహారం గురించి, భూమి గురించి, వాళ్ళ కాలనీల వసతుల గురించి, దీనికి అవసరమైన నిధుల గురించి లెక్కలు కచ్చితంగా చెప్పడం లేదు. ఖర్చు అంచనా లేదు. నిర్వాసితులను తక్కువగా చూపించడం, పరిహారం లెక్కలు తప్పు చెప్పడం, చివరకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నారు. నిర్వాసితులకు పరిహారమే ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధాన భాగమనే సోయ పాలకుల మాటల్లో, చేతల్లో కనిపించడం లేదు. ప్రకృతి ప్రతి ఏటా వరదలతో అటవీ ప్రాంతాన్ని, ఆదివాసులను నిండా ముంచుతుంది. పాలకులు కూడా నిర్వాసితులను నిలువునా ముంచుతున్నారు.

**ఎంత కష్టం? ఎంత నష్టం?**

వి.ఆర్. పురం, కూనవరం, చింతూరు, ఎటపాక, కుక్కునూరు, దేవిపట్నం, పోలవరం, భద్రాచలంతో పాటు, ఒరిస్సా, చత్తీస్‌గఢ్‌లలో సుమారుగా 270 గ్రామాలు, ఈ మొత్తం మండలాలనే ఈ ప్రాజెక్టు ముంచుతుంది. దీనివల్ల గోదావరి, శబరి, వాగులు, వంకలు, కొండలు అడవులు, సారవంతమైన నేలలు, అన్ని రకాల పంటలు, చెట్లు, 1400 మిల్లీమీటర్ల వర్షపాతం, ఔషధ మొక్కలు మొత్తం జీవావరణాన్ని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తుంది. ఎనిమిది వేల రిజర్వ్ అడవులు, సుమారు 270 గ్రామాలు, 2,70,000 మంది నిర్వాసితులు, 650 చదరపు కిలో మీటర్ల షెడ్యూలు ప్రాంతం, లక్ష ఎకరాల భూమి కనుమరుగవుతున్నాయి. ఇంత విధ్వంసంతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు ఆపాలని ఆలోచనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఒకరిని తేల్చడం కోసం మరొకరిని ముంచాలా అనే ప్రశ్నలు వచ్చాయి. ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేయడానికి ఎన్ని వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందో, ఎన్ని దశాబ్దాలు పడుతుందో తెలియదు. నా ఐదేళ్ళ కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని ఏ పాలకుడు గొప్పలు చెప్పినా వెర్రితనమే. 500 టిఎంసీల భారీ నీటి సామర్థ్యం, సుమారు 180 కిలోమీటర్ల ఎడమ కాలువ ద్వారా తూర్పు గోదావరి నుండి విశాఖ వరకు 150 టిఎంసిల నీరు, కృష్ణా జిల్లాలో సుమారు 500 గ్రామాలకు తాగునీరు, రమారమి 1000 మెగావాట్ల జల విద్యుత్ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు.

**ఆదివాసీల భూములంటే అంత అలుసా?**

విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణం కోసం 30 వేల ఎకరాల భూమి ఇచ్చిన రైతుల గురించి గొప్పగా చెబుతారు. గొప్పగానే చెప్పాలి కూడా. మైదాన ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రజల అవసరాల కోసం, రాజధాని రింగ్ రోడ్, రైల్వే లైన్లు, రహదారులు, పేదల ఇళ్ల స్థలాల కోసం, ఆసుపత్రుల కోసం%ొ%చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి ఎకరాకు రూ. ఎన్ని లక్షలు లెక్క కట్టి పరిహారం చెల్లించారు? ఎకరా రూ. నలభై లక్షలు, ఆ పైన సొమ్ముల పరిహారం చెల్లించిన ఈ పాలకులకు ఆదివాసీ అడవి భూములు అంటే అంత అలుసా? ఆదివాసీ అడవి భూములకు రూ. రెండు లక్షల నుండి 5 లక్షల పరిహారం నిర్ణయించి చెల్లిస్తామని చెప్పడం అన్యాయం, అపహాస్యం, వివక్ష కాదా?

రాష్ట్ర ప్రయోజనాల కోసం తరతరాలుగా అనుభవిస్తున్న భూమి, చెట్లను%ొ% సంస్కృతి, చరిత్రను%ొ%త్యాగం చేస్తున్న ఆదివాసులకు ఎంత పరిహారం ఇవ్వాలి మరి? 20 ఏళ్ల క్రితం నిర్ణయించిన రేట్లే నేడు చెల్లిస్తారా? వీళ్ళందరికీ భూమికి భూమి ఇవ్వగలరా? కోల్పోయిన భూమికి ప్రత్యామ్నాయంగా ఇచ్చిన భూమిపై అదే ఆదాయం వస్తుందా? ఆర్ అండ్ ఆర్ కాలనీలకు వసతులను ఎప్పటికీ పూర్తి చేస్తారు? 20 ఏళ్లుగా మా భూమి ఎక్కడీ మా నివాసాలు ఎక్కడీ మా బిడ్డల భవిష్యత్తు ఏమిటని ఆందోళన చెందుతున్న ఆదివాసీలకు ఈ పాలకులు ఏం భరోసా ఇస్తారు? ఇదీ ఆదివాసీల ఆందోళన. ఈ ప్రాజెక్టుతో ఒనగూడే ప్రయోజనాల కోసం ఇంతగా త్యాగం చేస్తున్న, కోల్పోతున్న ఆదివాసీలకు భూమి, పునరావాసం, నష్టపరిహారం న్యాయంగా నిర్ణయించాలి. ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలో ఈ ఊసే లేకపోవడంతో తమకు ఇచ్చిన హామీలు నెరవేరుతాయా అని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఆదివాసీ గూడేలు, జీవన విధానం పరిశీలిస్తే గుండె తరుక్కుపోతుంది. ఒక ప్రాజెక్టు నిర్మాణం కోసం 30-50 ఏళ్ల కాలం పట్టేటప్పుడు, ప్రజల పన్నుల సొమ్ముతో కట్టేటప్పుడు ఎవరి పాలనలో పూర్తయిందని ఈ పాలకులు గొప్పలు చెప్పుకుంటారు? విభజన చట్టం హామీ మేరకు కేంద్రం నిధులు ఇవ్వాలి. రాష్ట్రం నిధులు రాబట్టాలి. ముందు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి ప్రాజెక్టు పూర్తి చేయాలి. పోలవరం ప్రాజెక్టు ఆదివాసీ నిర్వాసితులకు పరిహారం న్యాయంగా చెల్లించాలి. నిపుణుల కమిటీ వేసి నిజాలు వెల్లడించాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిని విచారించి చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు మొత్తం కేంద్రమే భరించాలి.

# పునరుజ్జీవం పోసే పునర్నవి



తెల్లగలిజేరు.. అటికమామిడి%ొ% పునర్నవ.. ఇన్ని పేర్లున్న ఈ ఆకుకూర మన కళ్ళముందే ఉన్నాగానీ పిచ్చిమొక్కగా భావించి పట్టించుకోము. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెబితే మాత్రం.. అవునా! అని ఆశ్చర్యపోతాము. దీని శాస్త్రీయ నామం కోబోయర్‌హావియా డిఫ్యూసా. వర్షాకాలం వచ్చిందంటే పొలాల గట్లమీద, ఎక్కడంటే అక్కడ మొలుస్తుంది. ఇది నేలమీద అల్లుకుని పాకుతుంది. దీని ఆకులు ముదురు ఆకుపచ్చ రంగులోను.. దళసరిగాను ఉండి.. మృదువుగా ఉండే నూగును కలిగి ఉంటాయి. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్‌లు, ఔషధ గుణాలు అమోఘం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. కిడ్నీలు, గర్భాశయం, కాలేయం, ప్లీహాలలో ఇబ్బందుల నివారణకు.. దగ్గు, కీళ్ళవాతం మొదలైన వాటిని తగ్గించేందుకు ఈ ఆకు మంచి ఔషధమని చెబుతున్నారు. మరి అలాంటి ఔషధీయ లక్షణాలుండి, ఆరోగ్యహేతువులని చెప్పుకుంటున్న మనం, ఆకు కూరల్లో భాగం చేసుకోవటం మన ఆరోగ్యానికెంతో మేలు. మరి ఈ ఆకుతోనూ కొన్ని రుచులు తెలుసుకుందాం.

కావలసినవి : తరిగిన తెల్లగలిజేరు- కప్పు, పచ్చిమిర్చి- 2, ఎండుమిర్చి - 4, టమోటా- ఒకటి, ఉల్లిపాయ - ఒకటి, చింతపండు -చిన్న నిమ్మకాయ సైజులో, ఉప్పు - తగినంత, వెల్లుల్లి రెబ్బలు - 4, జీలకర్ర - స్పూను, నూనె - 4 స్పూన్లు

తయారీ : బాండీలో నూనె వేడిచేసి ఎండుమిర్చి, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, టమాటా ముక్కలు వేసి ఉడికించాలి. ఇప్పుడు దానిలో చింతపండు, గలిజేరు ఆకు వేసి ఆకు మగ్గేంతవరకు మూతపెట్టి ఉడికించాలి. చల్లారిన తర్వాత జార్‌లో రెండు రెబ్బలు వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు, ఉడికించిన ఆకు మిశ్రమాన్ని వేసి మరీ మెత్తగా కాకుండా ఆపి ఆపి మిక్సీ తిప్పుతూ పచ్చడి చేసుకోవాలి. అలా చేయటం వలన కాస్త రోటిపచ్చడిలా ఉంటుంది. తర్వాత దానికి తాలింపు పెట్టుకుంటే యమ్మీయమ్మీగా ఉండే తెల్లగలిజేరు పచ్చడి రెడీ.

# బాలకృష్ణుని నామకరణం !



దుష్టశిక్షణ శిష్టరక్షణకు యుగయుగానా జన్మిస్తానని చెప్పినవాడు శ్రీకృష్ణుడు. కృష్ణుని గురించి ఆయన చెప్పిన మాటలు గురించి ఎంత అర్థం చేసుకుంటే జీవితం అంత పరిపక్వత పొందుతుంది. అలాంటి శ్రీకృష్ణుడి మమకారం ఎలా జరిగిందంటే.. ఒకనాడు దేవకి, తన భవనంలోని, మేడమీద గది ముందరున్న విశాల ప్రదేశంలో నిల్చుంది. యధాలాపంగా ప్రకృతిని పరవశించి చూసే ఆమె ఆకాశాన్ని చూసింది. నీలాకాశం, కదిలే మబ్బులపై కళ్ళు పడ్డాయి ఇలాగే వుంటాడు నా పిల్లాడనుకుంది. అలాగ చూస్తు నిల్చుంది. వినీలాకాశంలో మబ్బులు చెల్లాచెదురయ్యే వరకు పిచ్చిదానిలా చూస్తూ నిలబడింది. ఆ మబ్బులు తమాషాగా ఓ పిల్లవాని ఆకారంగా కనబడటంతో మరింత ఆశ్చర్యపోయింది. ఆ ఆకారంలో దేవకి కాళ్ళు, చేతులు మరచిపోలేని కళ్ళు, ముఖం, స్పష్టంగా చూసింది. ఆ మేఘశ్యాముని తలచుకుని మురిసిపోయింది. ఆ సమయంలో గర్గాచార్యులవారు, వసుదేవుడు అక్కడికి వచ్చారు. ఆమె ఆనందంలో పాలు పంచుకున్నారు. కులగురువులు, దేవకి-యశోదల ప్రియ సంతాన జాతకాన్ని చూసారు. మహర్షులు, పండితుల సూచన ప్రకారం ఆ పిల్లవాని పేరు, "క", "చ", "ఘ"లతో ప్రారంభమవ్వాలి. తమాషాగా దేవకి వూహించుకున్న వూహల "ఘనశ్యాముడే" ఆ పిల్లవాడి పేరయింది. దేవకి ఆరాధనలోని ఆంతర్యాన్ని గ్రహించిన వసుదేవుడు, ఆ మర్నాడు, మేఘశ్యాముని ప్రతిరూపంగా ఓ నల్లపాలరాతి విగ్రహాన్ని తెచ్చి ఆమెకిచ్చాడు. అందుకెంతో సంతోషపడిన ఆమె, ఆమె ఆరాధనను, ఆ విగ్రహంతో ప్రారంభించింది. ప్రాణప్రదం చేసుకుంది. దానికి ఘనశ్యాముడని పేరు పెట్టుకుని మురిసిపోసాగింది. ఈ బొమ్మ, అందులోని ఆమె ఆనందం, దేవకి వసుదేవులకు, గర్గులవారికి తప్ప మరెవ్వరికి తెలీదు. అక్కడ గోకులంలో, తన పిల్లవానికి నామకరణ మహోత్సవం, నంద యశోదలు చేయదలిచారు. దానికి తగ్గట్లుగానే నందుని భవంతి, సభా ప్రాంగణం వగైరాలు అలంకరిస్తున్నారు. అద్భుత శోభలతో, మామిడి తోరణాలు, అరటి చెట్లతో అందరిని ఆహ్లాదపరుస్తుందా వాతావరణం, ఆ గృహశోభ. కులగురువులు గర్గాచార్యులవారు, తమ పరివారంతో నందుని ఇంటికి వచ్చారు. "కుల గురువులను మేళతాళాలతో సాదరంగా ఆహ్వానించారు. నందుడు, కులగురువులను విలువైన బహుమతులతో గౌరవించాడు. యశోద తన ముద్దుల పిల్లవాడిని తెచ్చి కులగురువుల చేతిలో వుంచిది. గర్గులవారు తన అదృష్టంగా ఆ పిల్లవాడిని స్వీకరించి, పూజ చేయించారు. పాలు, తేనె నాకించారు. ఆచార వ్యవహారాల మధ్య ఆ బాలునికు "కృష్ణ"దని నామకరణం చేసారు. ఇలా కృష్ణుని నామకరణం జరిగింది.

# భార్యాభర్తల మధ్య గొడవ జరిగితే ఏం చేయాలి?

రెండు విభిన్న మనస్తత్వాలు కలిసి జీవితం సాగించడం అంటే అది చాలా క్లిష్టమైన సమస్యే. కానీ వివాహం అనేది ఇద్దరు వ్యక్తులను ఒక్కటి చేసి ఇద్దరూ కలసి బ్రతికేలా చేస్తుంది. అయితే ఒకే తల్లికి పుట్టిన బిడ్డలే ఒకరితో మరొకరు గొడవ పడుతూ ఉంటారు. అలాంటిది వేర్వేరు మనస్తత్వాలు ఉన్న వ్యక్తుల మధ్య గొడవ రావడం అనేది చాలా సాధారణ విషయం. గొడవ లేని భార్యాభర్తల బంధం అసలు ఉండదని చెప్పవచ్చు. కానీ గొడవ పడిన ప్రతి భార్యాభర్త విడిపోవడం అనే ఆప్షన్ వరకు వెళ్లరు. ఇప్పటి జనరేషన్ లో మాత్రం గొడవలు వర్షాకాలంలో వర్షం కురిసినట్టు ఎడాపెడా జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి వారు విడిపోవడానికి ఆస్కారం ఎక్కువ ఉంటుంది. గొడవ జరిగినా సరే.. భార్యాభర్తలు విడిపోని పరిస్థితి రాకూడదు అంటే ఏం చెయ్యాలి? గొడవ జరిగేటప్పుడు అవతలి వ్యక్తి ఏం చెప్తున్నారు అనేది శ్రద్ధగా వినాలి. అవతలి వాళ్లు ఫిర్యాదులు చేస్తూ ఉండవచ్చు. సూచనలు ఇస్తూ ఉండవచ్చు. కానీ అవతలి వాళ్లు చెప్పేది వినాలి. వారు చెప్పేది నచ్చకపోతే అప్పుడు కోపంగా రియాక్ట్ అవ్వగుండా ప్రశాంతంగా రియాక్ట్ అవ్వాలి. మీ వైపు ఏదైనా తప్పు ఉంటే వెంటనే క్షమాపణ చెప్పాలి. భాగస్వామికి క్షమాపణ చెప్పే విషయంలో ఎప్పుడూ అహం చూపించకూడదు. ఒకవేళ భాగస్వామి ముందు చెప్పలేనంత కోపం వస్తే ఆ కోపాన్ని బయటకు వ్యక్తం చేయకుండా సింపుల్ గా నెంబర్స్ కౌంట్ చేయాలి. కోపం కంట్రోల్ లోకి వచ్చే వరకు ఇలా నెంబర్స్ కౌంట్ చేయడం వల్ల మైండ్ డైవర్ట్ అవుతుంది. కోపం కాస్తో కూస్తో తగ్గుతుంది.



ఏం చేయకూడదు : భార్యాభర్తల మధ్య గొడవ జరిగినప్పుడు కేకలు వేయకూడదు. అలాగే అరవకూడదు. గొడవను కూడా ప్రశాంతంగా మెల్లిగా మాట్లాడుతున్నట్టే పడాలి. అలా చేస్తే మీరు దేనికి బాధపడుతున్నారనే విషయాన్ని అవతలి వారు కూడా బాగా అర్థం చేసుకుంటారు. మీ మీద తిరిగి కోపం చేసుకోరు. భార్యాభర్తలు గొడవ పడుతున్నప్పుడు ఆ గొడవల్లో పొరపాటున కూడా ఇరు కుటుంబ సభ్యుల గురించి, వారి వ్యక్తిగత విషయాల గురించి ఎత్తి చూపి మాట్లాడి విమర్శించకూడదు. ఇద్దరి మధ్య జరుగుతున్న గొడవ ఇద్దరి గురించే ఉండాలి. గొడవ జరిగేటప్పుడు ఒకరి గురించి మరొకరు చెడుగా మాట్లాడకూడదు. ఇది ఒకరి మీద మరొకరికి ఉండే మంచి అభిప్రాయం పోయేలా చేస్తుంది. కొన్ని సార్లు ఇలా చెడుగా మాట్లాడటం అనేది శాశ్వతంగా బంధం తెగిపోవడానికి కారణం అవుతుంది. భార్యాభర్తల మధ్య ఏదైనా ఒక విషయం గురించి గొడవ జరిగి అది పరిష్కారం అయిన తరువాత తిరిగి అదే విషయం గురించి మళ్లీ గొడవ పడకూడదు. ఇది ఇద్దరి మధ్య బంధాన్ని దారుణంగా దెబ్బతీస్తుంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ జూలై/20/2024

www.viswamvoice.com





## భారీ వర్షంతో స్తంభించిన జన జీవనం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజక వర్గ వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారు జామున నుండి వర్షం దంచి కొడుతుంది. దీంతో జన జీవనం స్తంభించింది. నేడు రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చిరించిన నేపథ్యం లో వర్షం జోరున కురుస్తుంది. విద్యార్థులు పాఠశాల కు వెళ్ళే సమయం కావడంతో వర్షం లో తడుస్తూనే పాఠశాలకు హాజరయ్యారు. కాగా విద్యుత్ వైర్లు వున్న చోట అప్రమత్తం గా వుండాలని వాహనాలు వేగం తగ్గించి జాగ్రత గా నడపాలని టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి కోరారు. మునిసిపల్ కమిషనర్ బి రాము నేతృత్వం లో పురపాలక సంఘం కార్యలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తహసిల్దార్ సురేష్ కుమార్ ఎప్పటి కప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారు. ఎంపి డి ఓ శ్రీదేవి, ఇఓ పి అర్డి ఐదం రాజు లు గ్రామాల్లో పరిస్థితి ఆయా కార్యదర్శులు తో చర్చించారు. కాగా జోరు వర్షం లోనూ మండపేట మునిసిపల్ పారిశుధ్య కార్మికులు విధులు చేపట్టారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య నేతృత్వం లో విధులో పారిశుధ్య నిర్వహణ నిర్వహించారు. డ్రైన్ ల్లో నీరు లేకుండా క్లీన్ చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తమకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ రాము పేర్కొన్నారు.

## తడిసి ముద్దైన జిల్లా

### మండపేటలో అత్యధికం వర్షపాతం నమోదు... అత్యాల్పం ఉప్పలగుప్తం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో శుక్రవారం తెల్లవారు జామున నుండి ఎడ తెరిపి లేని వాన కురుస్తుంది. మరో వైపు గోదావరి వరద ఉధృతి పెరిగింది. లంక గ్రామాలు వరద భయం తో ఆందోళన చెందుతున్నారు. ఎగువ నుండి వరద ఉధృతి కొనసాగుతుండగా భారీ వర్షాలు జిల్లా ను అతలాకుతలం చేస్తున్నాయి . అత్యధికంగా మండపేట లో 121.4 మిల్లి మీటర్లు వర్షపాతం నమోదు అయింది. అత్యల్ప వర్ష పాతం ఉప్పలగుప్తం మండలం లో 54.2 మిల్లి మీటర్లు నమోదు అయింది.ఆత్రేయపురం లో 69.8 మండపేట లో 120.4, రాయవరం 67.2,రామచంద్రపురం లో 83.6 నమోదు అయింది.ఆలమూరు లో 95.2 రావుల పాలెం లో 75.4 కొత్తపేట లో 90.2 నమోదు అయింది.కపిలేశ్వరపురం 77.6,కే గంగవరం లో82.4, ఐ పోలవరం లో 97.4, ముమ్మిడి వరం లో82.2, నమోదు అయింది.అయినవిల్లి లో 74.8,పి గన్నవరం లో 59.4, వర్ష పాతం నమోదు అయింది. అంబాజీపేట లో 74.8, మామిడికుదురులో 69.6, రాజోలులో 56.8, వర్ష పాతం నమోదు అయింది.మలికిపురం లో 65.2, సఖినేటిపల్లిలో 63.2, వర్ష పాతం నమోదు అయింది. అల్లవరంలో 71.6, అమలాపురం 67.2, ఉప్పలగుప్తంలో 54.2,కాట్రేనీకొన లో 117.8 నమోదు అయింది. జిల్లాలో సరాసరి 78.0 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది.

## ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో
# వినియోగంలోకి రాని అదనపు గదులు




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్.. :** ఏలేశ్వరం:పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత వైసిపిప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయలతో అదనపు గదుల నిర్మాణం జరిగింది. అప్పటి ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ గత ఏడాది అట్టహాసంగా ప్రారంభించారు. అదరపు గదులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్న ఇంకా వాటిని వినియోగంలోకి ఎందుకు తీసుకు రాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే విషయమై కొంతమంది విలేకరులు హాస్పటల్ సూపర్డెంట్ జి శైలజని హాస్పిటల్ కి వెళ్లి వివరణ అడగగా మొత్తం పని అంతా పూర్తయిందని ఇంకా వాటర్ ట్యాంకులు వేస్తే అవి వినియోగంలోకి తీసుకొని రావచ్చని,కాంట్రాక్టర్ భాస్కర్ కు ఎన్ని సార్లు చెప్పిన సరిగ్గా స్పందించడం లేదని, ఆస్పత్రిలో సోమవారం,బుధవారం, గురువారం వారాలలో సుమారు 400 ఓపి ఉంటుందని మిగతా రోజుల్లో కూడా సుమారు ఓపి 200 వరకు ఉంటుందని నెలలో సుమారు 70 వరకు ఆపరేషన్లు జరుగుతున్నవని ఆమె అన్నారు.అంతేకాకుండా కాంట్రాక్టర్ భాస్కర్ ను హాస్పిటల్స్ సూపర్డెంట్ ఫోన్ ద్వారా వివరణ అడగగా త్వరలోనే పనిని పూర్తి చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ఏజెన్సీ ముక ద్వారమైన ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో పలు గ్రామాల నుంచి రోగులు వచ్చి ఇక్కడ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటారు. ఇక్కడ ఆస్పత్రి పరిస్థితి ఎలా ఉందంటే "దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వలేనట్టుంది". అన్ని కోట్ల రూపాయలతో వేచించి అదనపు



గదులు నిర్మాణము డాక్టర్లు గదులు నిర్మాణము చేపట్టి ఉపయోగంలోకి రాకపోవడంతో,అది వర్షాకాలం కావడంతో అనేకమంది సీజనల్ వ్యాధులు,టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు ప్రభలుతుండడంతో అక్కడ ఉండి వైద్యం చేసుకునే రోగులకు చాలీచాలని గదులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలుఆరోపిస్తున్నారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నగరంలో
# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా అయింది

### ముంపు ప్రాంతాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : గోరంట్ల బుచ్చయ్యచౌదరి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు వల్ల ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ కు వరద నీరు పోటెత్తింది. ఈ సందర్భంగా శుక్రవారం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి బ్యారేజ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దానివల్ల చిన్నపాటి వర్షానికి నగరం అంతా జలమయం అవుతుందని రాష్ట్రంలో రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సుమారు నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు ధవలేశ్వరం బ్యారేజ్ కు చేరుతుందని సంబంధిత ఇరిగేషన్ అధికారులు,బ్యారేజ్ వద్ద గేట్లు ను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని గోరంట్ల అన్నారు. ఈ సంవత్సరంలో వర్షాలు అధికంగా ఉండడం వల్ల గోదావరిలోకి వరద నీరు బాగా చేరే అవకాశం ఉందని అంతేకాకుండా రాజమండ్రి పరిసర ప్రాంతాల వరద నీరు నిల్వ ఉండకుండా గోదావరిలోకి చేరాలంటే ధవలేశ్వరం సాయిబాబా గుడి వద్ద పంపు హౌస్ నిర్మాణం చేపట్టాలని గత వైసీపీ ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పిన వారు వినలేదని దాని ఫలితంగా చిన్నపాటి వర్షానికే నగరం జలమయం అవుతుందని గోరంట్ల మండిపడ్డారు.గత వైసిపి ప్రభుత్వం ప్రజా అవసరాలను పక్కనపెట్టి సుందరీకరణ కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత పథకంలోని డ్రైనేజీల నిర్మాణాలు ను ప్రభుత్వం పక్కన పెట్టిందని రాజమండ్రి పరిసర ప్రాంతాలు ముంపుకు గురవకుండా ఉండాలంటే సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని ,ప్రజలు కూడా డ్రైనేజీల్లో కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర వ్యర్థాలను కాలువలో వేస్తున్నారని దానివల్ల ఇబ్బందులు వస్తున్నాయని వర్ష ప్రభావం ఇంకా ఉండడం వల్ల తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలని ప్రజలుకు అధికారులు అందుబాటులో ఉండాలని గోరంట్ల అన్నారు.ఈ కార్యక్రమంలో ధవలేశ్వరం టౌన్ ప్రెసిడెంట్ అప్పారావు,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గానీ సత్యనారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్,ఆళ్ల ఆనందరావు, పిన్నింటి ఏకబాబు,తలారి మూర్తి, నీలి కోటేశ్వరరావు,మట్టా శ్రీనివాస్,కరణం రామారావు, దొడ్డి బాబ్జి,నాళ్ళ రమేష్,ఆళ్ల విఠల్ ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో
# తపాలా ఉద్యోగుల ధర్నా



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఎనిమిదవ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని పోస్టల్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.18 నెలలుగా పెండింగ్లో ఉన్న డి ఏ ను వెంటనే చెల్లించాలని కోరారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను గ్రూప్ డి ఉద్యోగులుగా పరిగణించాలని పేర్కొన్నారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలందరికీ ఐదు శాతం సీలింగ్ లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ ఎఫ్ పీ(నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్) కేంద్ర సంఘం పిలుపుమేరకు మండపేట లో శుక్రవారం లంచ్అవర్లో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. తమ కోర్కెలకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్మాన్ ఉద్యోగుల కార్యదర్శి కె ఈశ్వరరావు, తపాలా ఉద్యోగుల నాయకులు కొండపల్లి సూర్యనారాయణ, జి వెంకట్రావు, జి శివయ్య, సిహెచ్ శ్రీనివాస్, పేపకాయల ప్రసాద్, గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు,ఎండి మౌలానా షరీఫ్, పాలెపు దుర్గయ్య, కే పవన్ సాయి, పెన్షనర్ల ఉద్యోగుల సంఘం నాయకుడు టపా పుల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మహిళలకు గుడ్ న్యూస్

### ఉచిత బస్ డేట్ ఫిక్స్ : టీడీపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెనుముచ్చి సురేష్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది ఆగస్టు 15 నుండి మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం కల్పించినట్టు ప్రభుత్వం ప్రకటించింది ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ల మంత్రి అనగాని సత్య ప్రసాద్ అధికారికంగా వెల్లడించారు ఏపీలో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారం వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఆ తర్వాత సూపర్ ఫిక్స్



పథకాలు అమలు కోసం ప్రయత్నిస్తుంది ఇందులో భాగంగా ఉచిత బస్సు పథకం పై కీలక ప్రకటన వెల్లడించింది.దీంతో ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న మహిళలకు రానే వచ్చింది ఇప్పటికే తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉంది దీంతో ఏపీ అధికారులు ఈ రెండు రాష్ట్రాల్లో పర్యటించే..పథకం అవుతున్న తీరును పరిశీలించారు ప్రధానంగా జీరో టికెట్ విధానం పై రెండు రాష్ట్రాల్లో అధ్యాయనం చేశారు ఇందులో భాగంగానే రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులు గేట్లకు అనుకూలంగా ఈ పథకాన్ని అమలు చేయాలని అంశంపై అధికారులు ఫోకస్. పెట్టారు ఇప్పటికే ఓ నివేదిక సిద్ధం చేసినట్లు తెలుస్తుంది అని పెనుముచ్చి సురేష్ కుమార్ అన్నారు.

# కాలి నడకన తిరుపతికి

### ఎమ్మెల్యే గెలుపు కోసం మొక్కుబడి




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన అల్లూరి రామకృష్ణ చౌదరి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి కాలి నడకన పాదయాత్రగా శుక్రవారం బయలుదేరారు. ఎన్నికలముందు కూటమి ప్రభుత్వం రావాలని, మండపేట ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు 4వ సరి గెలవాలని మొక్కుకున్నారు. తన కోరిక నెరవేరిన నేపథ్యంలో శుక్రవారం ఉదయం తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రారంభమయిన ఈ యాత్రను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు జండా ఊపి ప్రారంభించారు. 18 రోజులపాటు సాగే యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఎమ్మెల్యే వేగుళ్ల వెంకటేశ్వర స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, కపిలేశ్వరపురం మండల టిడిపి అధ్యక్షులు ముత్యాల వెంకటరావు, కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, ఎఎంసి మాజీ చైర్మన్ పువ్వల చిట్టిబాబు, కూటమి నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందుగా మండపేట వేగుళ్ళ వీర్రాజు కలువ పువ్వు సెంటర్ వద్ద గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రారంభం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు కార్యక్రమం ప్రారంభం అయ్యింది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.డి.ఎ. ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నమోదు కార్యక్రమం ఆరంభం అయింది. కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వరపుల తమ్మయ్యబాబు పర్యవేక్షణలో మండల కేంద్రం శంఖవరం గ్రామ సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది వీధి రామాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సభ్యత్వాల నమోదును ప్రారంభించారు. ఈ వీధిలోని కర్రి జార్జి, వేల్పుల నాగవిష్ణులకు మొదటిగా సభ్యత్వాలను నమోదు చేశారు. జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరూ కూడా రూ. 500 లను రుసుముగా చెల్లించాలని, ఈ నగదుతో వారికి పార్టీలో సభ్యత్వంతో పాటుగా ఒక సంవత్సర కాలం పాటు రూ. 50,000,00 మొత్తానికి ప్రమాదబీమా వర్తింప



చేస్తామని, ఈ సభ్యత్వం పొందిననవారు ఏదైనా ప్రమాదానికి గురైతే ప్రమాద తీవ్రతను బట్టి రూ. 50,000 లను బీమా సంస్థ చెల్లిస్తుందని సంఘం ప్రకటించింది. పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలకు సామాజి భద్రతను కల్పించడానికి ఈ సభ్యత్వాల రుసుముల సొమ్ములు దోహదం చేస్తాయని అధ్యక్షులు కొణదెల పవన్ కళ్యాణ్ ధృడనిశ్చయమని తెలిపింది. పార్టీలో ఉన్న వారికి గత సభ్యత్వాన్ని పునరుద్ధరించడం, కొత్త వారికి నూతనంగా సభ్యత్వాలను నమోదు చేస్తున్నామని శంఖవరం గ్రామ జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో శంఖవరం గ్రామ జనసేన యువజన సంఘం అధ్యక్షుడు మామిడి వెంకటేష్, ఉపాధ్యక్షులు సలాది విష్ణు, కర్రి వినోద్ కుమార్, కర్రి రమేష్, కార్యదర్శి కొత్తుం ప్రసాద్, సహ కార్యదర్శులు సూరకాసుల రాంప్రసాద్, కోశాధికారి కర్రి సురేష్, కార్యవర్గ సభ్యులు పాలపర్తి దొరబాబు, సకిరెడ్డి బాబీ, కర్రి దుర్గాప్రసాద్, కుర్రే సురేష్, కొత్తుం లోవ వెంకటరమణ, కొన శివదుర్గ, కర్రి దుర్గ, పెనుపోతుల వెంకన్న, కర్రి ప్రసాదు పాల్గొన్నారు.

# అంగరలో దారుణ హత్య !

**డాగ్ స్క్వాడ్ ద్వారా దర్యాప్తు.. పథకం ప్రకారమే హత్య చేసినట్లు కుటుంబికుల ఆరోపణ..దర్యాప్తు ముమ్మరం చేసిన డి.ఎస్పీ**




**కపిలేశ్వరపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగర గ్రామంలో సోమవారం రాత్రి హత్య జరిగిన సంఘటన ఆలస్యంగావెలుగులోకి వచ్చింది. గ్రామంలో ఎన్.టి.ఆర్ కాలనీలో నివసిస్తున్న, నున్నా నరేష్(38) హత్యకు గురైనట్లు మృతిని మావయ్య బండారు వెంకటేశ్వరరావు అంగర పోలీస్ స్టేషన్ ల్లో ఫిర్యాదు చేశాడు. అతను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ కేసును త్వరితగతిన చేదించుటకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి. కృష్ణా రావు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ యస్.కె. ఖాదర్ భాష వారి పర్యవేక్షణలో, రామచంద్రపురం డి.ఎస్.పి బి.రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పలు రకాల సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి వివిధ కోణాలలో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.అంగర .ఎస్సై. పరదేసి, ఇచ్చిన మృతిని వివరాల ప్రకారం 2013 లో నున్న నరేష్ కు, వాడపాలెం గ్రామానికి చెందిన కుసుమ ప్రసన్నతో వివాహం అయింది.వీరికి ఒక కుమార్తె జన్మించినది. గత మూడు సంవత్సరాల నుండి నున్నా నరేష్ మతి స్థిమితం లేకపోవడంతో గ్రామంలో ఒంటరి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు , అతని చేతిలోనున్న వస్తువులతో ఎదుటివారిని గాయపరచడం వంటి పనులు తరచూ చేస్తున్నట్లు స్థానికులు చెప్పుకొస్తున్నారు.ఈ బాధలు భరించలేక గుర్తు తెలియని వ్యక్తులు అతని తల పైన, కాళ్లు చేతులపైన బలంగా కొట్టడంతో అతడు మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. భార్య కుసుమ ప్రసన్న భర్తను విడిచి తన తల్లితండ్రుల దగ్గర నే ఉంటోంది. మంగళవారం ఉదయం మృతిని అన్నయ్య నున్నా రమేష్ కుసుమ ప్రసన్నకి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలియజేసాడు. అనంతరం ఫిర్యాదు దారుడు వెంకటేశ్వరరావు, మృతిని భార్య కుసుమ ప్రసన్న, నరేష్ ఇంటికి వెళ్లి చూడగా అతను శవమై కనిపించాడు. దహన సంస్కారాల తర్వాత, మృతిని ఇంట్లోకి వెళ్లి చూడగా గదిలో రక్తపు మరకలు కనిపించాయి. పథకం ప్రకారం హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. అంగర ఎస్సై పరదేశి, మండపేట రూరల్ సీఐ శ్రీధర్ కుమార్లు ఈ కేసు పై ప్రత్యేక దర్యాప్తును చేపట్టారు.

## ఐక మత్యంతో ఉండేందుకు
# క్రైస్తవ జెఎసి దోహదం

**రావులపాలెం, విశ్వంవాయిస్ :** హిందూ,ముస్లిం,క్రైస్తవులు అందరూ ఐకమత్యంతో మెలగాలనే దృఢ సంకల్పంతో కొత్తపేట నియోజకవర్గ క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని రావులపాలెం లిటిల్ ఫ్లాక్ లూథరన్ చర్చ్ సిఆర్,చైర్మన్ కప్పల వరప్రసాద్ అన్నారు. శుక్రవారం లిటిల్ ఫ్లాక్ లూథరన్ చర్చ్ లో కప్పల వరప్రసాద్ ఆధ్వర్యంలో జెఏసి అధ్యక్షుడు ఎన్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన కొత్తపేట నియోజకవర్గం క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కప్పల వరప్రసాద్ మాట్లాడుతూ గత శనివారం రావులపాలెం, ఊబలంక మధ్యగల రోడ్డులో బ్రదర్ సత్యా ఆధ్వర్యంలో క్రైస్తవ సువార్త ప్రకటించడం జరిగిందని,ఈ క్రమంలో హిందూ మత సామ్రాస్యం దెబ్బతిన్న కారణం చేత సువార్త ఏర్పాటుచేసిన బ్రదర్ సత్యని వివరణ కోరటం జరిగిందని,రెండవ శనివారం సందర్భంగా సెలవు దినం కావడంతో ఏర్పాటు చేసిన సువార్త మాత్రమే తప్ప ఉద్దేశ్యపూర్వకంగా చేసినది కాదని కొత్తపేట నియోజకవర్గ జెఏసికి గాని స్థానిక సంఘ నాయకులకు గానీ క్రైస్తవ సంఘాలకు గాని ఏ విధమైన సంబంధంలేదని తెలియ చేయడం జరిగిందన్నారు. తెలియక నావల్ల జరిగినదని ఈ విషయమై ఇకముందు ఎన్నడూ హిందూమత సంప్రదాయాలకు ఏ విధమైన ఆటంకం కలగకుండా ఇలాంటివి జరగకుండా జాగ్రత్తగా ఉంటానని తెలిపారన్నారు. మతసామర స్యానికి



విఘాతం కలగకుండా అందరి మనోభావాలను గౌరవించేటట్లు మెలగాలని నాలుగు మండలాల ఉన్న క్రైస్తవులకు పిలుపుని చ్చారు. రానున్న కాలంలో మనందరం హిందూ, ముస్లిం క్రైస్తవు లందరూ భారత పౌరులుగా అన్నదమ్ములుగా మెలుగుతూ ఒక రికి ఒకరు అభ్యంతరకరంగా కాకుండా, సామరస్యంగా కలిసి మెలిసి ఉండుటకు సహకరించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో జెఏసి ప్రెసిడెంట్ -రెవ.ఎన్ డేవిడ్ రాజ్ వైస్ ప్రెసిడెంట్ డా.ఎమ్ విలియండాసన్న సెక్రటరీ,బిషప్ అడపా ప్రసాద్,జా. సెక్రటరీ.బండి కాంత రాజ్, ట్రెజరర్. వై. ఆనంద రాజ్, కన్వీనర్. యస్. సుదర్శన్,కె. బర్నబాస్, కె. డామియాన్ ఇశ్రాయేలు, ఎలిషారాజ్, ఆర్. అరుణ్ కుమార్ డి. సామ్యూల్, ఎం. ఏదిద్య దేవదాస్, బ్రదర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని
# వదిలే ప్రసక్తే లేదు

**ఆగంతకుల దాడిలో గాయపడిన బాధితుడిని పరామర్శించిన బత్తుల**



**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, బొబ్బిలిలంక గ్రామానికి చెందిన కటికిదళ ఇశ్రాల్ ని కొంతమంది గుర్తు తెలియని దుండగులు అన్యాయంగా దాడి చేసి బ్లేడ్ లతో గాయ పరిచారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ , రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి హుటాహుటిన బయలుదేరి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం పొందుతున్న బాధితుడుని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సంఘటకు కారకులైన వారిని శిక్షించే వరకు వదిలిపెట్టమని బాధితుడు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తి గంధం సునీతను
# కలిసిన కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణ లో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేసారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ పి ప్రశాంతి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు డిఎల్ఎస్ఏ చైర్మన్ గంధం సునీతని కలిసిన సంధర్భంలో జిల్లాకు చెందిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.

## రఘుదేవపురం పిహెచ్‌సిలో ఆరోగ్యంపై
# అవగాహన కార్యక్రమం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. రాజు ఆధ్వర్యంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం జరిగింది. రాబోయే మూడు రోజులు జిల్లాలోవర్షాలు ఎక్కువగా పడనున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వైద్యాధికారులు సలహాలను పాటిస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి సూచించారు. రోగులను పరీక్షించి వారికి తగిన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి చిన్నారి, ఏఎన్ఎం రోజా, ఆశాలు సాయి, లక్ష్మి, బేబీ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ వాడి వేడి సమావేశం

**పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన ఎంపీటీసీ, సర్పంచ్‌లు**





**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లవరం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ ఇళ్ల శేషారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం లో మండలం లో పేరికిపోయిన సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు.ఆర్ డబ్ల్యూ ఎస్ పైప్ లైన్ ద్వారా మురుగు నీరు సరఫరా చేస్తున్నారని దానివల్ల వాడటానికి కూడా ప్రజలకి ఉపయోగ పడటం లేదని అల్లవరం ఎంపీటీసీ నీచ్చేమాకోళ్ల మౌనిక సభ దృష్టికి తీసుకొచ్చారు. పైప్ లైన్ లు లీజేజి లు వల్ల వస్తుందని ఆర్ డబ్ల్యే ఎస్ ఏ ఈ స్వామి చెప్పారు.మండలం లో ఓఎన్జిసి సి ఎస్ ఆర్ నిధులు ద్వారా సుమారు ఏడు వాటర్ ట్యాంక్ లు పనులు జాతున్నాయని ఆఖరి దశలో ఉన్నాయని అవన్ని కంప్లీట్ అయితే 90% వాటర్ సమస్య లని పరిస్కరిస్తమని స్వామి తెలిపారు. హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏ ఈ మాట్లాడుతూ గతంలో సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన ఒక లక్ష యాభై వేలు రూపాయలు స్కీమ్ 2025 మార్చి కి క్లియర్ అయిపోతాయని, మార్చి నుండి మళ్ళీ రెండవ ఫేజ్ మొదలవుతాదని, స్టేట్ గవర్నమెంట్ హౌసింగ్ లోన్స్ కు సంబంధించి ఇంకా సర్క్యులర్స్ ఏమి రాలేదని వచ్చిన వెంటనే తెలియపరుస్తానని ఏ ఈ తెలిపారు.మురుగు నీరు దిగెందుకు వలకట్లు అడ్డంకులు తొలిగించాలని వరి పంట పొలాలు నష్టం లేకుండా చూడాలని పలువురు సభ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైన్ శాఖ ఏ ఈ సునీత మాట్లాడుతూ వల కట్లు ఉదయం తొలగిస్తుంటే రాత్రి సమయం లో వల కట్లు నిర్మిస్తున్నారని ఈ విషయం కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరిగిందని ఆమె చెప్పారు. నక్కా రామేశ్వరం మొగ ఆధునికరణ పనులు చేపట్టామని చెప్పారు. గ్రామాలలో లో వొల్టెజ్ సమస్య ఉందని వైర్లు వేలాడుతున్నాయని ప్రమాదాలు జరగకుండా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎలక్ట్రికల్ ఏ ఈ మాట్లాడుతూ లో వొల్టెజ్ సమస్యలు వున్నా ఎనిమిది గ్రామాలని గుర్తించమని వాటికి ఎస్టిమేట్లు పంపించామని చెప్పారు. మత్య శాఖ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ మత్స్య కారులకి పెన్షన్ రావాలంటే సంఘం లో సభ్యుడిగా ఉండాలని చెప్పారు.వ్యవసాయ శాఖ సత్యనారాయణ మాట్లాడుతూ మండలం లో 3200 ఎకరాలు వరి సాగు చేసారని, 200 ఎకరాలు వరి నాట్లు దెబ్బ తిన్నాయని వారికి నారు మడి వేసుకోడానికి సబ్సిడీ పై విత్తనాలు ఇస్తారని చెప్పారు.ఓడలరేవు గ్రామ సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ మాట్లాడుతూ ఓడలరేవు గ్రామం లో వీధి లైట్ లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వేయమని ఎన్నిసార్లు చెప్పిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వాళ్ళు పట్టించుకోవడం లేదని, అలాగే ఏటు గట్టు దెబ్బతిని ముంపుకి గురవుతుందని పరిష్కారం చూపాలని సభ దృష్టికి తీసుకొచ్చారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న పథకాలు గురించి సభ్యులకి అధికారులు వివరించారు.ఎంపీపీ ఇళ్ల శేషారావు మాట్లాడుతూ వరదలు, తుఫాన్ లు వస్తున్నందుకు అధికారులు అందరూ తగు చర్యలు చేపట్టాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరారు, ముఖ్యం గా హెల్త్ డిపార్ట్మెంట్ వారు ప్రజలకి అందుబాటులో ఉండాలని వైరల్ ఫీవర్ లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్, ఎంపీడీఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ సునీల్ కుమార్, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, ముత్యాల రామకృష్ణ, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పలు డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సేవ్ ఆర్యాపురం బ్యాంకు - క్లోజ్ వైఎస్ఆర్‌సీపీనా? మీ ఉద్దేశం?

**గౌతమి జీవకారుణ్య సంఘం మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 49వవార్డు ఇంచార్జ్ బర్రే కొండబాబు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతిష్టాత్మక ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి ఫోటోలు లేకుండా బరిలోకి దిగడం ప్రజలకు ఏం మెసేజ్ ఇచ్చినట్లని శ్రీగౌతమిజీవ కారుణ్యసంఘం మాజీ చైర్మన్, వైకాపా 49వ వార్డు ఇన్చార్జి బర్రే కొండబాబు ప్రశ్నించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి రాజమండ్రి సిటీ ఇన్చార్జి, మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ నిన్న ప్రెస్ మీట్ లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. దీనికి పోటీలో ఉన్నవారు సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. బ్యాంకు ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీ అండ కావలసి వచ్చిందికాని పార్టీ వ్యవస్థాపకుల ఫోటోలు అవసరం లేదా అని కొండబాబు ఆక్షేపించారు. వైఎస్ఆర్సిపి నాయకులమని చెప్పి పార్టీ కార్యకర్త లను అభిమానులందరిని మభ్యపెట్టినట్లనిపిస్తోందన్నారు. పోటీ చేస్తున్న వారంతా పార్టీ శ్రేయోభిలాషులు అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బ్యానరు మీద పోటీ చేస్తున్నామని వారు తెలియ చేయాలని డిమాండ్ చేశారు.ఏపీఐఐసీ మాజీ చైర్మన్,పార్టీ సీజీసీ సభ్యుడు, సీనియర్ నాయకుడు శ్రీఘకొళపు శివరామ సుబ్రహ్మ ణ్యం, పార్లమెంటు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకా శరావు తక్షణమే ఈ విషయం ప్రజలకి, వైఎస్ఆర్సిపి పార్టీ కార్య కర్తలకి తెలియజేయాలని కోరారు.మీరంతా ఒక గ్రూపుగా ఏర్పడి పార్టీని ప్రక్కన పెట్టి ఇలాచేయటం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు.అలాగే మీరు ముద్రించిన ప్రచార కర పత్రంలో చాలామంది ఫోటోలు వేసుకున్నారు.కాని ఆర్యాపురం బ్యాంకు తాజా మాజీ చైర్మన్ గిరజాల తులసి బాబు ఫోటో ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఈబ్యాంకు ఎన్నికలు కేవలం పార్టీలోనిఒక గ్రూపునకు సంబంధించి నవా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నవా? అనేది అర్థం కావట్లేదు. ఇదేనా పార్టీని ప్రజల్లోకి తీసుకుపోయే పద్ధతి అని కొండబాబు నిలదీశారు. పైగా నేతిబీరకాయకథలు చెబుతూ అక్రమార్కుల చేతుల్లోకి బ్యాంకు వెళ్తుందేమో? అంటున్నారు. కాని పార్టీ ఇలాంటి వక్రమార్కుల చేతిలోకి వెళ్లిపోయిందా అని కార్యకర్తలందరికీ అనిపిస్తోంది. సేవ్ బ్యాంకు నినాదంతో పోటీ చేస్తున్నామని అంటున్నారు. మరి పార్టీ పేరు వాడడానికి భయ పడుతున్నారా అధికార పక్షానికి భయపడుతున్నారా? అని వైఎస్ ఆర్సిపి నాయ కులందరిని బర్రే కొండబాబు సూటిగా ప్రశ్నించారు. ఎన్ని కష్టాలు వచ్చినా,ఎంతమంది పోటీకి వచ్చినా సింగిల్ గా ఎన్నికల్లో నిలబడి పోరాటం చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన పార్టీ అధ్యక్షుడు అయితే మీరేమో అదే పార్టీలో ఉండి మీ గ్రూపు స్వార్థం కోసం,ఈ బ్యాంకు ఎన్నికల కోసం కూటమికట్టి రాజమండ్రిలో మీ వంతుగా కొత్త రాజకీయానికి తెర తీశారా అని బర్రే కొండబాబు ప్రశ్నించారు. అందుకే రాజమండ్రిలో సేవ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలు నినదిస్తున్నారని తెలిపారు.

## నూతన ఎస్పీని కలిసిన
# ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ నరసింహకిషోర్‌ను శుక్రవారం రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఎస్పీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వారికి అభినందనలు తెలియ జేశారు. అనంతరం శాంతి భద్రతలు తదితర అంశాలపై గోరంట్ల వారితో సంభాషించారు.

## సీతానగరం మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో
# ఎమ్మెల్యే బత్తుల పర్యటన



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ములకల్లంక గ్రామంలో రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బ్రత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మీ , తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, రాజమండ్రి సబ్ కలెక్టర్ చైత్ర వర్షినితో కలిసి పర్యటించారు. అక్కడున్న కరెంటును, నీటి ఉధృతిని పరిశీలించారు. ఈ మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి ఉధృతి ఎక్కువైతే అధికారులకు తెలియపరచాలని కోరారు. వారితో పాటు ప్రభుత్వ అధికారులు మరియు ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ వెంకట్ నగరం పంచాయతీ పరిధిలోని అగ్రహారం,తుఫాన్ కారణంగా డ్రైనేజీ వాటర్,ఇళ్లల్లోకి? చేరింది అక్కడ ఉన్న నాయకులతో కలిసి,భాజపా అసెంబ్లీ కో కన్వీనర్ యానాపువేసు, కొంపెల్ల శ్రీనివాస్,నాయకులు పరిశీలించి వెంకట్ నగరం, పంచాయతీ సెక్రెటరీ రాణి, తెలియపరచగా వారు మోటర్లుతో వాటర్ తోడడం జరిగింది. స్థానికులు ప్రజలు పంచాయతీ అధికారికి డ్రైనేజీ పెద్దది చేసి ఈ సమస్యను శాశ్వత పరిష్కారం జరగాలని కోరుతున్నారు.

# బురదకాలువ ముంపు నివారణకు చర్యలు చేపట్టండి

## 91.10 కోట్ల ఎత్తిపోతలకు టెండర్ రీ కాల్ చేస్తాం : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** బురద కాలువ ముంపుతో అనేక గ్రామాలు వేలాదిఎకరాల వరి పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ముంపు నీటి నివారణకు ప్రభుత్వం తొర్రిగడ్డ వద్ద మంజూరు చేసిన ఎత్తిపోతల పథకం పనులను త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. శుక్రవారం శ్రీరంగపట్నం గ్రామంలోని బురద కాలువను పరిశీలించి, వరద నివారణకు చేపడుతున్న చర్యలను ఇరిగేషన్ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. శ్రీరంగపట్నం రైతులు కలెక్టర్ తో మాట్లాడుతూ గతంలో సాగునీరు లేక నష్టపోయేవారమని ఇప్పుడు పైనఉన్న పుష్కర, సూరంపాలెం, భూపతిపాలెం కాలువల ద్వారా ఏజెన్సీ నుంచి ముంపు నీరు అధికంగా రావడంతో ఇల్లు,పొలాలు మునిగిపోయి అన్ని విధాల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బురద కాలువ వెడల్పు చెయ్యాలని రైతులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఇరిగేషన్ డిఈ ఆనంద్ బాబు వెడల్పు చేయడం వల్ల తొర్రిగడ్డ వద్ద బురదకాలువ నీరు, ఆవనీరుతో సమస్య మరింత జటిలమై సాంకేతిక లోపం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో తొర్రిగడ్డ వద్ద 91.10 కోట్లతో ముంపు నీటిని గోదావరిలోకి తోడడానికి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారని, అయితే టెండర్ పిలిచిన ఎవరు ముందుకు రాలేదన్నారు. రెండోసారి టెండర్ పిలువ దానికి అనుమతులు ఇప్పించవలసిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే పలు గ్రామాలను ముంపు నుంచి కాపాడడమే కాకుండా సుమారు 25 వేల ఎకరాలకు ముంపు ప్రమాదం తప్పుతుందని, తద్వారా రైతుల సమస్యలు పూర్తిగా మాసిపోతాయన్నారు. ముంపు కారణంగా నష్టపోయిన ఇల్లు, పొలాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఆర్డీవో చైత్ర వర్షిణి, ఎంపీడీవో హేమ సుందర్ రావు, తాసిల్దార్ రాజ్యలక్ష్మి, బత్తుల వెంకటలక్ష్మి, సర్పంచ్ మద్దాల పెద్దమ్మాజీ రమణ, తనకాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీలు బదిరెడ్డి రాజా, బుద్ధ బాపూజీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మీడియాపై అనుచిత వ్యాఖ్యలను

# ఉపసంహరించు కోవాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహా న్యూస్ టీవీ ఛానల్ నిర్వహణ అధిపతి మారెళ్ళ వంశీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి విజయసాయి రెడ్డి ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలను భేషరతుగా ఉపసంహరించు కోవాలని పూర్వపు తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ డిమాండ్ చేశారు. మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సురేష్ అన్నారు. మహా టీవీ వంశీపై విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని కోరుతూ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం లోని తాహసిల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ది శంఖవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఉపతాహసిల్దార్ పెదిరెడ్ల శ్రీనివాసుకు వినతి పత్రాన్ని అందజేశారు. శంఖవరం పాత్రికేయుల నిరసనకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరఫున పర్వత సురేష్ తన నైతిక మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు, చార్టెడ్ అకౌంటెంటుగా అపార అనుభవం ఉన్న విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయం. మీడియా అనేది ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ఒక వ్యవస్థ. అటువంటి మీడియాతో సాయిరెడ్డికి ఏవైనా ఇబ్బందులు ఉంటే చట్టపరమైన చర్యలను కోరాలే తప్ప, ఇతరత్రా మాట్లాడటం శోచనీయం. సమాజంలో అనేక వివాదాలను చూస్తున్నాం. వీటిని చట్ట పరిధిలోనే పరిష్కరించు కోవాలే తప్ప మరోరకంగా వ్యవహరించ కూడదని సురేష్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని గత ప్రభుత్వ పాలనలో జరిగిన అనేక అవినీతి పనులకు ఎ2 బాధ్యులుగా ఉన్న విజయసాయిరెడ్డి నిగ్రహం కోల్పోయి వంశీపైనా, మీడియా రంగంపైనా మీ అంతుతేలుస్తా... ఈనాడు రామోజీరావునే ఇబ్బంది పెట్టానంటూ మాట్లాడటం చాలా తప్పుడు పద్ధతి. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని సురేష్ అన్నారు. జగన్ ప్రభుత్వంలో అనేక పదవులను వెలగబెట్టి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించి, పార్టీని పతనావస్థకు తెచ్చినా కూడా విజయసాయిరెడ్డి ఆలోచన మారలేదు. ఇప్పటికీ కూడా ప్రజలు గమనిస్తూ ఉన్నారు. వారు గతంలో చేసిన దానికి ప్రజలు సరియైన బుద్ధి చెప్పారు. సన్మార్గంలో జీవించాలనే విధంగా వారి కళ్ళు తెరిపించినా కూడా వారి ఆలోచన ఏవిధంగానూ మారలేదని సురేష్ విమర్శించారు. మీడియా చేస్తున్న మంచి పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నేతృత్వంలో పార్టీ నైతిక మద్దతును ఖచ్చితంగా ఇస్తామని పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ హామీనిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో శంఖవరం విలేకరులు బోట్ల లోవరాజు, రేలంగి దొర బాబు, పులి రాధాకృష్ణ, నక్కా గంగా నాగేశ్వర రావు, దాసరి శ్రీనివాసరావు, యండమూరి వెంకటరావు, బత్తిన తాతాజీ, గునపర్తి అపురూప్, నక్కా శ్రీనవాసరావు, బైరా రామారావు, సకిరెడ్డి గొవిందు పాల్గొన్నారు.

# వీకెండ్ వినోదం.. "డీడీ రిటర్న్స్ "

### శనివారం సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో గామి" ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు టెలివిజన్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ గల రెండు ఛానళ్లు జీ తెలుగు, జీ సినిమాలు తమ ప్రేక్షకులను అలరించడానికి మరోసారి సిద్ధమయ్యాయి. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు ఎనలేని వినోదం పంచుతున్న ఈ ఛానల్స్ మరోసారి బ్లాక్బస్టర్ సినిమాలతో ఈ వారాంతంలో అలరించేందుకు సిద్ధమయ్యాయి. జులై 20 శనివారం సాయంత్రం 6 గంటలకు జీ సినిమాలులో డీడీ రిటర్న్స్ (భూతాల బంగ్లా), జులై 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో గామి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్నాయి! హారర్ కామెడీ సినిమాగా ప్రేక్షకులను అలరించిన డీడీ రిటర్న్స్(భూతాల బంగ్లా) సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది జీ సినిమాలు. ఈ సినిమా కథ దశాబ్దాల క్రితం పాండిచ్చేరి శివార్లలోని ఒక రాజభవనంలో ప్రారంభమవుతుంది. అక్కడ ఆటలో ఓడిపోయిన వారు కుటుంబ సభ్యులచే చంపబడతారు. ప్రస్తుతం ఒక డాన్ కు చెందిన పెద్ద బ్యాగ్ నిండా డబ్బు, నగలు మరో ముఠా దోచుకుంటుంది. పొరపాటున ఆ బ్యాగ్ సతీష్ (సంతానం) మరియు అతని స్నేహితుల దగ్గరకు వస్తుంది. డబ్బు కోసం జరిగే పోరాటంలో హీరో గెలుస్తాడా, ఓడిపోతాడా అనేదే కథ. సంతానం, సురభి, రెడిన్ కింగ్స్లే, మారన్, టైగర్ తంగదురై, ఫెఫ్సీ విజయన్, ధీనా, దీప వంటి నటులు ప్రముఖ పాత్రలు పోషించిన ఈ సినిమాను జీ సినిమాలు వేదికగా మీరూ చూసేయండి! ఇక, వారాంతం వినోదంలో భాగంగా గామి సినిమా ఆదివారం ప్రసారం అవుతుంది. 'గామి' కథ మానవ స్పర్శ కారణంగా మూర్ఛపోయే అరుదైన సమస్యతో బాధపడుతున్న శంకర్ (విశ్వక్సేన్) అనే అఘోరా చుట్టూ తిరుగుతుంది. ద్రోణగిరి పర్వతంపై దొరికే అరుదైన మాలి పత్రాల అన్వేషణకు బయల్దేరిన శంకర్కి, దేవదాసి దుర్గ(అభినయ), ఆమె కూతురు(హారిక), జాహ్నవి(చాందినీ చౌదరి)కి గల సంబంధం ఏంటనేది తెలియాలంటే జీ తెలుగులో ప్రసారం కానున్న గామి సినిమా చూడాల్సిందే. విద్యాధర్ కగితా దర్శకత్వం వహించిన ఈ సినిమా యాక్షన్, సస్పెన్స్ మేళవింపుతో ప్రేక్షకులను ఆద్యంతం ఆకట్టుకుంటుంది. అత్యున్నత స్థాయి సంగీతం ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తుంది. విశ్వక్సేన్, చాందినీ చౌదరి, అభినయ, మహ్మద్ సమద్, హారిక పేడాడ, శాంతిరావు, మయాంక్ పరాక్ నటన మరిచిపోలేని అనుభూతినిస్తుంది. కామెడీతోపాటు సస్పెన్స్ థ్రిల్లింగ్ ఫీల్ని పొందాలంటే ఈ వారాంతంలో జీ సినిమాలు, జీ తెలుగులో ప్రసారం కానున్న డీడీ రిటర్న్స్, గామి సినిమాలను ప్రజలు మిస్ అవ్వకండి.

### ఆయుష్మాన్ బారత్ ఆరోగ్య భీమా

# నమోదు చేసుకోవాలి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆయుష్మాన్ బారత్ ఆరోగ్య భీమా ను ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా బిజెపి ఉపాధ్య క్షులు కోన సత్యనారాయణ కోరారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ బారత్ 5 లక్షల ఆరోగ్య భీమా పథకం లో నమోదు చేసుకోవాలని కోరారు. ఇది ఇతర రాష్ట్రాలలో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి పేదవానికి ఆరోగ్యం అందించాలని 2007 లో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన అరోగ్య భీమా పదకాన్ని వైసిపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని ఆరోపించారు.మాజీ సి ఏం జగన్మోహనరెడ్డి అప్పట్లో బిల్లులు విడుదల చేయలేదని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వంలో అందరకీ పూర్తి స్థాయిలో ఎన్ టిఆర్ వైద్యసేవలు అందిస్తారని తెలిపారు.ఇక నుండి ఆరోగ్యశ్రీ ని ఎన్.టి.ఆర్. వైద్యసేవ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తారనీ ఆయన వెల్లడించారు.

### మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఉచిత యూనిఫామ్స్ పంపిణీ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం లో మెదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ధరహస పాల్గొన్నారు. యూనిఫామ్స్ ను కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.కె.వి శ్రీనివాసరావు పంపణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాలేజ్ అద్యాపకులు డాక్టర్ కె.శ్రీనివాసరావు, కిరణ్ కుమార్ నెహ్రూ నాయక్, సుధారాణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దమ్మ తల్లి ఆలయంలో

# ఆషాఢ మాసం పూజలు



**మండపేటటౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట ఏడిద రోడ్ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆషాఢ మాసం శుక్రవారం పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించారు. అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### అధిక వర్షాలు, వరదలపై

# అప్రమత్తంగా వుండాలి

## కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మండపేట తహసిల్దార్ కార్యలయం లో తహసిల్దార్ సురేష్ కుమార్ నేతృత్వలోని మండలస్థాయి అధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపేట మండలం లో భారీ వర్షం కురిసిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు వివరించారు. అలాగే గోదావరి పరివాహక మండలాల్లో అవసరమైతే ఇక్కడి సిబ్బంది వెళ్ళేలా అందుబాటు లో వుండాలని కలెక్టర్ ఆదేశించారు.24 గంటలు అధికారులు సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీఓ శ్రీదేవి నీ ఆదేశించారు. ఇప్పటికే చేపట్టిన పనులు కార్యాచరణ ను ఇఓ పి ఆర్డి అయిదం రాజు వివరించారు. ఎక్కడైనా విద్యుత్ వైరులు, స్తంభాలు నేలకొరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వెంటనే విద్యుత్ పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రహదారి పై చెట్లు పడితే తక్షణమే అర్ అండ్ బి అధికారులు వాటిని తొలగించే కార్యక్రమం యుద్ధప్రాతిపదికన చేపట్టి రాక పోకలు కు అంతరాయం కలగకుండా చూడాలని కలక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ సిబ్బంది, వీ ఆర్ వో లు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీనీ కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావును మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం కలిశారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీ గా భాధ్యతలు చేపట్టిన బి.కృష్ణారావు ను మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువ కప్పి పూలమొక్కను అందజేసారు.

### వరదలు భారీ వర్షాల కారణంగా

# ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించండి



**అమలాపురం / పి. గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వరదలు భారీ వర్షాలు మూలంగా ముంపు బారిన పడే 9 మండలాలకు వరద ముంపు సహాయక చర్యలు నిమిత్తం ప్రత్యేక మండల అధికారులను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి. గన్నవరం మండలం మండల ప్రత్యేక అధికారిగా రెవెన్యూ డివిజనల్ అధికారి కొత్తపేట వారిని అయినవిల్లి మండలానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులను, మామిడికుదురు మండ లానికి ఆర్డిఓ అమలాపురం వారిని ముమ్మిడివరం మండలానికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు వారిని ఐపోలవరం మండలానికి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వారిని, మల్కిపు రం మండలానికి జిల్లా ఉద్యాన అధికారి వారిని కాట్రేనికోన మండలానికి డి ఎల్ డి ఓ అమలాపురం వారిని కపిలేశ్వరపురం మరియు కే గంగవరం మండలాలకు ఆర్డిఓ రామచంద్రపురం వారిని నియమించినట్లు తెలిపారు అదేవిధంగా జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసి వాటిలో కూడా జిల్లాస్థాయి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందన్నారు.

### రాజమహేంద్రవరం ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ఏకగ్రీవం




**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం ఏరియా రైస్ మిల్లర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన అధ్యక్షులు వల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులు వల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లంక ఆదినారాయణ, సెక్రటరీ బీశెట్టి గణపతి, జాయింట్ సెక్రటరీ చలంచర్ల కిషోర్, కోశాధికారి కంచర్ల సూర్యప్రకాష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వివిధ మండలాల రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఇరువురి శాసనసభ్యులు చేతుల మీదుగా శ్రీనివాస్కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తెదేపా, జనసేన నాయకులు వల్లేపల్లి శ్రీనివాసును అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. నూతన కార్యవర్గం శాసనసభ్యులతో పాటు రైస్ మిల్లర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులతో పాటు రైస్ మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

### గోదావరి నది గట్టుకు

# గండి పడలేదు

- నది పాయలో ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి మాత్రమే దెబ్బతింది
- సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న వార్తలలో నిజం లేదు
- ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**పిగన్నవరం, అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పి. గన్నవరం మండలం బూరుగులంక రేవు లో లంక గ్రామాల ప్రజల రాకపోకల కోసం వశిష్ట నదిపాయలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి గురువారం వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఇది నది పాయలో ఇసుక, మట్టి తో ఏర్పాటుచేసిన రహదారి కావున ప్రతి సంవత్సరం ధవలేశ్వరం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కుల వరద నీరు కిందకి విడుదల చేసినప్పుడు ఆ తాత్కాలిక రహదారి కొట్టుకుపోవడం సర్వసాధారణం... ప్రతి సంవత్సరం ఉడిమూడి లంక, జి పెదపూడి లంక ,అరిగెల వారి పేట బూరుగులంక గ్రామాల ప్రజలు రాకపోకలు వరదల సీజన్ తగ్గేవరకు పడవలపైనే సాగిస్తుంటారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వశిష్ట నదిపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు వచ్చే ఏడాది నాటికి పూర్తి కానున్నాయి..ఈ నాలుగు లంక గ్రామాల్లో అధికారిక లెక్కల ప్రకారం 2319 మంది ప్రజలు నివసిస్తున్నారు. గురువారం వరద నీటి ప్రవాహానికి బురుగులంక రేవులో ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారి కొట్టుకుపోయిన నేపథ్యంలో కొన్ని సామాజిక మాద్యాలు ఎలక్ట్రానిక్ మీడియాలలో గోదావరి నది గండి పడిందని కథనాలు ప్రచురితమవుతున్నాయి. ఈ కథనాలలో ఎంత మాత్రం వాస్తవం లేదని కేవలం నది పాయలో ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి మాత్రమే కొట్టుకుపోయిందని గోదావరి నది గట్టుకు ఎటువంటి గండి పడలేదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక రహదారి కొట్టుకుపోవడంతో ఈ నాలుగు లంక గ్రామాల్లో నివసించే ప్రజల రాకపోకలకు 4 మెకనైజ్డ్ పడవలు, లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు, ప్రజల భద్రతకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని సామాజిక మాధ్యమాలలో ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురితమవుతున్న వార్తలను చూసి భయభ్రాంతులకు గురవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# వరి పంటల పరిశీలన

## రైతులకు మండల వ్యవసాయాధికారి సూచనలు, సలహాలు



**ముసునూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరి పంటకు నష్టం కలిగే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి ఎస్.మధుమోహన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటలను, వరి నాటే విధానాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతులకు కొంతమేర నష్టం వాటిల్లిందన్నారు. చెరువుల్లోకి, కాల్వలోకి వర్షపు నీరు అధికంగా రావడంతో బోర్ల కింద వ్యవసాయం లేని రైతులు వరి పంట సాగు చేసుకోవటానికి మక్కువ చూపుతున్నారన్నారు. రైతు వరి నాటే విధానంలో మొక్కకు, మొక్కకు 15 సెంటిమీటర్లు దూరం పాటించాలన్నారు. అలాగే 20 మీటర్ల దూరంలో కాలిబాటలు వేయించుకుంటే పురుగుమందులు పిచికారీ చేసుకోవటానికి, ఎరువులు చల్లుకోవడానికి, క్రిమిసంహారక మందులు చల్లుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా పంట గాలి ఆడి అధిక మొత్తంలో దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంకా కొన్ని గ్రామాల్లో నారుమడి దశలో ఉన్న వరి నారి మడులకు వర్షం కారణంగా పురుగు ఉంటుందన్నారు. పురుగుమందులు, గులుకులు పిచికారీ చేయడం వల్ల నివారణ సాధ్యమన్నారు. వరి నాటిన పొలంలో అధికంగా నీరు ఉంటే పిలకలు రావడానికి అవకాశం ఉండదని, దుబ్బు చేయదని, దిగుబడి రావడానికి కష్ట సాధ్యమవుతుందని చెప్పారు. కామవరపుకోట : రెండు రోజుల నుంచి అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రావికంపాడు గ్రామంలో నాట్లు వేసిన వరి చేళ్లను మండల వ్యవసాయాధికారి సి.పవన్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నారుమడి దశలో ఉన్న వరి పంట, విత్తనం చల్లిన రెండు మూడు రోజుల వయసులో ఉన్నప్పుడు, మూడు రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనం కోర గాలి పోసుకొని ఎటువంటి నష్టం జరగదన్నారు. అలా కాకుండా నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బతింటే తిరిగి విత్తనం చల్లుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. విత్తిన ఏడు నుంచి 30 రోజుల మధ్యలో నారుమడి ఐదు రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. నారు నీట మునిగిన ఐదు రోజుల లోపు నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలా చేయాలన్నారు. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తర్వాత ఐదు సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వల్ల కొత్త ఆకు వచ్చి ఊడ్పులకు అందుతుందన్నారు. అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ల బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కుకున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం, రెండు గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్ కలిసిన మిశ్రములో కలిపి పిచికారీ చేయాలన్నారు. పంట ఊడ్చిన వెంటనే, పిలక దశలో ముంపునకు గురైతే నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తర్వాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలన్నారు. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వల్ల మొక్క ముంపు ప్రభావం నుంచి త్వరగా కోలుకుంటుందన్నారు. మొక్క కోలుకున్న తరువాత కుళ్లు, తెగుళ్లు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పొలంలో ఉన్న నీరు మురుగు కాల్వల ద్వారా బయటకు వెళ్లేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు రైతులు, గ్రామాధికారి ఎస్.వెన్నెల ఉన్నారు.

### పాఠశాలలో ఎంఎల్ఏ
# ఆకస్మిక తనిఖీలు



**చింతలపూడి, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యార్థులు వసతుల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని చింతలపూడి ఎంఎల్ఏ సొంగా రోషన్ కుమార్ అన్నారు. మండలంలోని వెలగలపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లు, చుట్టూ ప్రహారి నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

### బోరు నుంచి
# ఎగసిపడిన నీరు



**కామవరపుకోట, విశ్వంవాయిస్ న్యూస్ :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు కారణంగా ఓ రైతు పొలంలో విచిత్రంగా బోరు నుండి నీరు ఎగసిపడింది. మండలంలోని కెఎస్.రామవరానికి చెందిన సంకుల రాటాలరాజు ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలంలోకి వెళ్లి చూడగా పొలం చుట్టూ వరద నీరు చేరి బోరు నుండి ఎగసిపడుతూ నీరు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి వెళ్లి ఆశ్చర్యంగా వీక్షించారు. రెండు గంటల పాటు ఇదేవిధంగా బోరు నుండి నీరు ఎగసి పడి క్రమేపి తగ్గినట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ స్వాధీనం




**ఆత్మకూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కాలవపల్లి పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్‌ను ఆత్మకూరు పోలీసులు పట్టుకున్నారు. గురువారం రాత్రి సమయంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్రమ ఇసుకను తరలిస్తున్న టాక్టర్‌ను పోలీసులు పంపనూరు వద్ద గుర్తించి పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



**అనంతసాగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అనంతసాగరం మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయుల సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వాలు చేర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 117ను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు. అలాగే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రాష్ట్రం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పోరాడుతున్న అత్యధిక ఉపాధ్యాయుల సభ్యత్వం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అన్నారు. కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సాదిక్, సీనియర్ నాయకులు ఎస్‌డి.వలీ అహ్మద్, కిష్టయ్య, కర్పూరం వెంకటేశ్వర్లు, మహేష్, పెంచలయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇనాం' రైతులతో సంయుక్త కలెక్టర్ సమావేశం



**సంతమాగులూరు:** మండలంలోని గోపాపురం ఇనాం భూములు సాగు చేస్తున్న కామేపల్లి, అడవిపాలెం, ఏల్చూరు గ్రామాల రైతులకు రెవెన్యూ రికార్డులు పరిశీలన చేసి త్వరలోనే భూ హక్కు పట్టాలు అందజేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ సుబ్బారావు తెలిపారు. గురువారం మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఎంపీపీ ఎనుబర్ల యలమంద అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి సుబ్బారావు మాట్లాడుతూ ఇనాం భూములు సాగు చేస్తున్న 594 మంది రైతులకు 886 ఎకరాల హక్కు పట్టాలను అందజేయాల్సి ఉందన్నారు. 90 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఇనాం భూములలో అప్పటి నుంచి సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పట్టాలు లేవు. 2016-17వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సర్వే నిర్వహించింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2023వ సంవత్సరంలో ఆ భూములను రీ సర్వే చేశారు. ఇటీవల విద్యుత్ శాఖ మంత్రిగా పదవి చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ స్పందించి ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఆగస్టు 15 లోపే హక్కు పట్టాలు అందజేస్తామని గ్రామాల సమీక్ష సమావేశంలో రైతులకు తెలిపారు. దీంతో కలెక్టర్ సుబ్బారావు రైతుల వెరిఫికేషన్ నిర్వహించారు.

### వర్షాల వేళ.. అనవసరపు
# ప్రయాణాలకు చెక్ పెట్టండి



**గంపలగూడెం, :** విస్తార వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన కోరారు. పలుచోట్ల వరద ఉధృతితో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడిన పరిస్థితుల్లో సఅజన నియోజకవర్గ పరిధిలో ఏ కొండూరు తిరువూరు గంపలగూడెం మండలాలను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వినకడప నుండి స్థానిక కట్టలేరు వంతెన వద్దకు చేరుకున్న సృజన ఏపుగా పారుతున్న వరద ఉధృతిని పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణాలకు అవకాశాలు వద్దని ప్రజలను ఉద్దేశించి వివరించారు. తదుపరి రోడ్లు, భవనాల ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే వంతెన వద్ద ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి, ప్రజల రాకపోకలకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంలో తిరువూరు ఆర్డీవో కొత్త మాధవి, స్థానిక తహసిల్దార్ డి సుగుణ లు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**పల్నాడు :** పల్నాడు జిల్లా నాగార్జున సాగర్ విజయపూర్ సౌత్ పరిధిలోని ఈరోజు తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. హైదరాబాదు నుండి పోరుమామిళ్ల వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ %్రూ 39 ఖజీ% 5401 నెంబర్ గల షాను ట్రావెల్స్ బస్సు నాగార్జునసాగర్ యస్ టర్నింగ్ దాటి కొత్తగా బ్రిడ్జి కడుతున్న వద్ద అదుపుతప్పి పడిపోయింది. దానిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అతను ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం వలేటివారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్రామాల్లో పందుల స్వైర విహారం

## ఆందోళనలో జనం.. పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయని ఆవేదన.. ఉన్నతాధికారులు పట్టించుకోవాలని వేడుకోలు



**ముదినేపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం పందులు పంది పిల్లలతో కలిసి రోడ్లపై తిరుగాడుతున్నాయి. ఉదయం నుంచి నుంచి రాత్రి వరకు పందులు రోడ్లపై, జన నివాసాల చుట్టూ సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇంటి పెరటిలో ఉన్న ఆకుకూరలు, పూల మొక్కలను పాడుచేస్తూ పరిసరాలను అశుభ్రపరుస్తున్నాయి. వీటి చేష్టలతో మహిళలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అసలే వర్షాలు పడుతున్న ఈ తరుణంలో గ్రామాల్లో పందుల సంచారం వల్ల పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పందుల సంచారం కారణంగా పిల్లలకు మెదడువాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పందులు విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతుండడంతో ద్విచక్ర వాహనదారులు పలుసార్లు ప్రమాదాలు బారిన పడుతున్నారు. పందులు రోడ్లపై పరుగులు తీస్తూ ద్విచక్ర వాహనాలకు అడ్డుగా రావడంతో వాహన దారులు ప్రమాదాలు బారిన పడుతూ క్షతగాత్రులుగా మారుతున్నారు. గ్రామాల్లో పందులు యథేచ్ఛగా తిరుగుతున్నా గ్రామపంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ పాలకవర్గానికి ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు విమర్శలు చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ పందుల విచ్చలవిడి సంచారం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందంటూ జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పందుల పెంపకందారులు పందులను బయటకు వదిలి వేయడంతో అవి గ్రామాల్లో తిరుగుతూ కూరగాయల తోటలను, పెరట్లో మొక్కలను పాడు చేస్తున్నాయంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో పెంపకం దారులు పందులకు జననివాసాల దగ్గర షెడ్లు ఏర్పాటు చేసి పెంచుతున్నారు. ఈ విషయమై జనం ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ పాలకవర్గాలు పట్టించు కోవడంలేదంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు పందుల పెంపకం దారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో ఎవరిని లెక్క చేయడం లేదు. పందుల పెంపకాలు చేపడుతూ పందులను విచ్చలవిడిగా జననివాసాల్లోకి వదిలేస్తూ ప్రజారోగ్యానికి కీడు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి పందులు పెంపకం దారులపై తగిన చర్యలు తీసుకుని పందుల నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపండి




సమావేశంలో మాట్లాడుతున్న జి.మల్లేశ్వరి

క్రోసూరు: అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ తదితర స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులను వెంటనే ఆపాలని అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి అన్నారు. గురువార స్థానిక ఆమంచి విజ్ఞాన కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు క్రోసూరు ప్రాజెక్టు కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న పుడు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వేధింపులకు గురి చేయడం రాజకీయ పార్టీ లకు పరిపాటిగా మారిందని అన్నారు. రాజకీయ ఒత్తిళ్లను ఆపకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు జి.రవిబాబు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో సుమారు 30 మంది అంగన్వాడీ వర్కర్లను ఉద్యోగాల నుంచి తీసివేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. స్కీమ్ వర్కర్లపై వేధింపులు, ఉద్యోగాల నుంచి వారి తొలగింపులను ఆపని పక్షంలో అందర్నీ ఐక్యం చేసి తీవ్రమైన ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి. ేయేరియా వ్యాధి రాకుండా ముందుగా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని సిపిఎం కార్యదర్శి బి.సూరిబాబు గురువారం విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్య, యోగక్షేమాలు గురించి ప్రిన్సిపాల్‌తో గురువారం ఆయన మాట్లాడారు.పంచాయతి తాగునీటి పైపులు లీకులు రిపేరు చేయించాలని, గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లు, మురుగునీటి నిల్వ కారణంగా వాటికి సమీ పంలో నివసిస్తున్న స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడతున్నారని, ఆయా స్థలా యజమానులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను కోరారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో టిడిపి నాయకులు అధికారు లతో కలిసి లేపాక్షి పంచాయతీ ముందున్న స్థలాన్ని పరిశీలించారు. దేవాలయా నికి వచ్చే పర్యాటకుల కోసం త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఈఓఆర్‌డి శివన్న ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, ప్రభాకర్ రెడ్డి, మంజునాథ్, గోవిందు, రవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిక్షాను ఢీ కొట్టిన కంటైనర్

## రిక్షా కార్మికుని తొడభాగంలో దూసుకుపోయిన ఇనుపరాడ్డు



**లంకపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** రోడ్ల వెంబడి చెత్త సేకరిస్తూ జీవనం సాగించే ఓ వ్యక్తి తీవ్ర ప్రమాదానికి గురైన సంఘటన ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు చల్లపల్లి కోమలానగర్ కు చెందిన ఆరిగి దుర్గా ప్రసాద్ చెత్త సేకరిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చెత్త సేకరణలో భాగంగా లంకపల్లి గ్రామంలో చెత్త సేకరించుకుని రిక్షాపై చల్లపల్లి వైపు వస్తున్నాడు. మచిలీపట్నం నుంచి చల్లపల్లి వైపు వస్తున్న కంటైనర్ బలంగా ఢీ కొనడంతో రిక్షా విరిగిపోయి కంటైనర్. చక్రాల్లో ఇరుక్కుపోగా, ఇనుపరాడ్లు దుర్గా ప్రసాద్ కుడికాలు గొడలో దిగిపోయింది. దీంతో స్థానికులు 108 సమాచారం అందడగా ఘంటసాల 108 ఈఎటీ దుర్గా నాగేశ్వరరావు, పెటిట్ అంజనేయులు సంఘటా స్థలానికి చేరుకుని మచిలీపట్నల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించినట్లు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న ఎస్ఐ కె.ప్రతాప్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాల సేకరించి బాదితుడు దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కంటైనర్ డ్రైవరు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రాణాపాయం తప్పడంతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



సినీ వాయిస్ CINEMA

# పూనమ్ స్టన్నింగ్ లుక్స్..

మొదటి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ బ్యూటీ. ఎవరైనా మొదటి సినిమాతోనే ఎంట్రీ ఇస్తారు కదా అని అనుకోవద్దు. ఆమె యాక్ట్ చేసిన ఫస్ట్ మూవీ పేరే మొదటి సినిమా. సుమారు 19 ఏళ్ల క్రితం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆ సినిమాలో క్యూట్ గా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంది. అందం, అభినయంతో అలరించింది. కుర్రాళ్ల మనసులు దోచేసింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. మోడల్‌గా మంచి పేరు సంపాదించుకున్న పూనమ్.. మొదటి సినిమా తర్వాత కింగ్ నాగార్జున బాస్ తో పాటు ప్రేమంటే ఇంతే, వేడుక, పరుగు సినిమాల్లో యాక్ట్ చేసి మెప్పించింది. కానీ సరైన హిట్ అందుకోలేకపోయింది. దీంతో వేరే భాషల్లో పలు సినిమాలు చేసింది అమ్మడు. టాలీవుడ్ కన్నా కోలీవుడ్ లోనే ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఓ రేంజ్ లో సందడి చేస్తుంటోంది. రోజురోజుకు ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ పిక్స్ ను పోస్ట్ చేస్తూ.. కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తోంది. పొట్టి పొట్టి డ్రెస్సులు, మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో అందాలు ఆరబోస్తుంటోంది. అదిరిపోయే పోజులు ఇస్తూ మైమరపిస్తుంటోంది. తన బ్యూటినెస్ తో ఫిదా చేస్తుంటోంది. కుర్చీలో కూర్చుని స్టిల్స్ ఇస్తూ మైండ్ బ్లాక్ చేస్తోంది. ఎద అందాలతో నెటిజన్లను కవ్విస్తోంది. హెయిర్ లీవ్ చేసుకుని ఓరగా చూస్తూ అందరినీ ఫ్లాట్ చేస్తోంది పూనమ్. థైస్ షోతో కుర్రకారును ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.



# లెగ్స్ అందాలతో దక్ష పాప

సినిమా అవకాశాల కోసం సోషల్ మీడియాను వేదికగా మలుచుకున్న కొందరు హీరోయిన్స్ లో దక్ష నగర్కర్ ఒకరు. 'హుషారు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచింది. దక్ష నటించిన 'జాంబిరెడ్డి' చిత్రంలో చిట్టి పొట్టి డ్రెస్సులతో యూత్ ని ఆకట్టుకుంది. అలాగే మాస్ మహారాజా రవితేజతో కలిసి నటించిన 'రావణాసుర'లో మళ్లీ ప్రేక్షకులను అలరించింది. అక్కినేని నాగార్జున, నాగచైతన్య కాంబినేషన్‌లో వచ్చిన 'బంగార్రాజు' చిత్రంలో కూడా స్పెషల్‌సాంగ్‌తో తన డాన్స్ ప్రదర్శనను చూపించింది. ప్రస్తుతం తెలుగులో పెద్దగా అవకాశాలు లేకపోవడంతో దక్ష సోషల్ మీడియాలో ఫుల్‌ఆక్టివ్‌గా ఉంటోంది. తన హాట్ హాట్ ఫోటో షూట్స్ తో నెటిజన్స్ ని ఆకట్టుకుంటోంది. తాజాగా అమ్మడు అలా ఎండలో కూర్చుని ఒక స్టిల్ ఇచ్చింది. పోటీలో డ్రెస్ లో లెగ్స్ అందాలను చూపిస్తూ, ఎరుపెక్కిన బుగ్గలు, లిప్ స్టిక్ పెదాలతో స్టన్ అయ్యేలా దర్శన మిచ్చింది. ఇక ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో దక్ష అందానికి కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు.నెటిజన్స్ దక్ష లేటెస్ట్ ఫొటోపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఈ ఫొటోలో దక్ష మరింత అందంగా ఉంది', 'లుకింగ్ బ్యూటీ ఫుల్', 'గ్లామర్ క్వీన్ దక్ష', 'గులాబీ లాగా చాలా అందంగా ఉన్నావ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తన ఫోటోషూట్ లు, వినూత్నమైన పోస్ట్ లతో నెటిజన్లను కట్టిపడేస్తోంది.

మూవీ రివ్యూ

# డార్లింగ్




నటీనటులు: ప్రియదర్శి-నభా నటేష్- అనన్య నాగళ్ళ-మురళీధర్ గౌడ్-విష్ణు ఓయ్-బ్రహ్మానందం-రఘుబాబు తదితరులు
సంగీతం: వివేక్ సాగర్
ఛాయాగ్రహణం: నరేష్ రామదురై
మాటలు: సాయి హేమంత్
నిర్మాతలు: నిరంజన్ రెడ్డి-చైతన్య
కథ-స్క్రీన్ ప్లే -దర్శకత్వం: అశ్విన్ రామ్

**కథ :** రాఘవ్ (ప్రియదర్శి) మేక్ మై ట్రిప్ సంస్థలో ఉద్యోగి. త్వరగా పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడాలని.. భార్యతో కలిసి పారిస్ ట్రిప్ వెళ్లాలని ఆశ పడుతున్న అతడికి నిరాశ తప్పదు. తన పెళ్లి ప్రయత్నాలు అంతగా ఫలించవు. చివరికి ఓ అమ్మాయితో పెళ్లి ఖాయమైనా.. కొన్ని నిమిషాల్లో తాళి కట్టబోతుండగా ఆ అమ్మాయి ప్రేమించిన అబ్బాయితో లేచిపోతుంది. ఇక జీవితం మీద విరక్తి పుట్టి ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రాఘవ్ కు.. అనుకోకుండా ఆనంది (నభా నటేష్) పరిచయం అవుతుంది. ఆమెను ఇష్టపడ్డ రాఘవ్.. తనతో పెళ్లికి రెడీ అయిపోతాడు. ఆనంది కూడా తనతో పెళ్లికి ఓకే చెప్పేస్తుంది. హఠాత్తుగా ఇద్దరూ పెళ్లి చేసుకుంటారు. కానీ పెళ్లయిన తొలి రోజు రాత్రే రాఘవ్ కు ఆనంది చుక్కలు చూపించేస్తుంది. ఆమె స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ తో బాధ పడుతున్నట్లు తెలిసి బెంబేలెత్తిపోతాడు రాఘవ్. మరి ఆమెతో రాఘవ్ పడ్డ పాట్లు ఏంటి.. ఈ సమస్య నుంచి అతనెలా బయట పడ్డాడు.. ఈ విషయాలు తెర మీదే చూసి తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** 'అపరిచితుడు' సినిమాలో స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ అనే కొత్త కాన్సెప్ట్ ప్రేక్షకులకు పరిచయం చేసి పెద్ద షాకే ఇచ్చాడు శంకర్. విక్రమ్ డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రను అసామాన్య రీతిలో పండించి ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. థియేటర్ల నుంచి బయటికి వచ్చాక కూడా ప్రేక్షకులను వెంటాడే స్థాయిలో ఆ పెర్ఫామెన్స్ థ్రిల్ అందించింది. ఆ తర్వాత 'ఛత్రపతి' సినిమాలో వేణు మాధవ్ 'అపరిచితుడు' పాత్రను అనుకరిస్తూ స్ప్లిట్ పర్సనాలిటీ మీద కామెడీ చేస్తే పగలబడి నవ్వుకున్నాం. ఇప్పుడు 'డార్లింగ్' సినిమా కూడా ఈ స్ప్లిట్ పర్సనాలిటీ ఉన్న ఓ పాత్ర చుట్టూ తిరిగే కథే. కానీ ఈ సినిమాలో ఆ పాత్రను.. దాన్ని పోషించిన నటి పెర్ఫామెన్స్ చూస్తే 'అపరిచితుడు'లో మాదిరి థ్రిల్ ఫీలవ్వాలో.. 'ఛత్రపతి' తరహాలో నవ్వుకోవాలో అర్థం కాదు. 'అపరిచితుడు' నుంచి అరువు తెచ్చుకున్న కాన్సెప్ట్ తో అసలు 'డార్లింగ్'ను థ్రిల్లర్ గా మలచాలో.. కామెడీ సినిమాగా తీర్చిదిద్దాలో తెలియని అయోమయంలోనే దర్శకుడు అశ్విన్ రామ్ మొత్తం సినిమాను లాగించేసినట్లున్నాడు. చివరికి ఈ కాన్సెప్ట్ రెంటికీ చెడి నవ్వుల పాలైన పరిస్థితి. ఒక రేంజిలో పెర్ఫామ్ చేయాల్సిన పాత్ర ఏదైనా డిజైన్ చేసుకున్నపుడు అందుకు తగ్గ పెర్ఫామర్ ను ఎంచుకోవడం చాలా కీలకమైన విషయం. 'అపరిచితుడు'లో విక్రమ్ కాకుండా పెద్దగా నటన రాని ఇంకెవరైనా సగటు హీరోను ఊహించుకుంటే ఆ ఊహే భయంకరంగా ఉంటుంది. పాత్రలో ఎంత విషయం ఉన్నా.. అందుకు తగ్గ ఆర్టిస్ట్ లేకపోతే అది పండక మొత్తం సినిమానే చెడిపోతుంది. 'డార్లింగ్' సినిమాలో సరిగ్గా ఇదే జరిగింది. 'నన్ను దోచుకుందువటే' లాంటి చిత్రాల్లో చలాకీ అమ్మాయి పాత్రల్లో నభా నటేష్ బాగానే చేసింది కానీ.. 'డార్లింగ్'లో ఏకపాత్రాభినయం చేయాల్సిన టిపికల్ క్యారెక్టర్లో నభా తేలిపోయింది. ఒక మనిషిలో ఐదుగురు వేరే వ్యక్తులు ఉండి.. అందుకు తగ్గట్లుగా హావభావాలు పలికించాల్సిన పాత్రలో నభా మినిమం అంటే మినిమం ఎఫర్ట్ కూడా పెట్టలేకపోయింది. దర్శకుడు కూడా ఏమాత్రం కసరత్తు చేయకుండా.. ఎలా తోచితే అలా నటించేయమని చెప్పాడో ఏమో కానీ.. సెన్సేషనల్ పెర్ఫామెన్స్ అవసరమైన పాత్రను నభా చాలా తేలిగ్గా చేసి పడేయడంతో ఆ పాత్ర చిరాకు పెట్టించేలా తయారైంది. ప్రేక్షకులు థ్రిల్ ఫీలవ్వాల్సిన క్యామెడీగా నవ్వుకుని.. నవ్వాల్సిన చోట విసుగెత్తిపోయి.. మొత్తంగా 'డార్లింగ్' సినిమానే కంగాళీగా తయారైంది. 'డార్లింగ్' సినిమాలో కథ మలుపు తిరిగే తీరే చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. పెళ్లి కోసం తహతహలాడిపోయే అబ్బాయి పాత్రలో ప్రియదర్శి అరంగేట్రం.. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు కొంత ఫన్నీగా అనిపిస్తాయి. పెళ్లి మండపం నుంచి వధువు లేచిపోవడం.. ఆ తర్వాత అతను ఆత్మహత్యకు సిద్ధపడిపోవడం.. చావు ముంగిట ఓ అమ్మాయి మాటలకు ప్రభావితమై ఆ ప్రయత్నాన్ని విరమించుకోవడం.. తనలో ప్రేరణ కలిగించిన అమ్మాయినే పెళ్లి చేసుకోవడానికి రెడీ అయిపోవడం.. ఇంత వరకు బాగానే అనిపిస్తుంది. కానీ ఓ అమ్మాయి నిమిషాల్లో ఓకే చెప్పేసి తనను పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడడమేంటో మింగుడు పడదు. కానీ తనకున్న సమస్యను బయటపెట్టి దాని మీద కొంతసేపు క్యూరియస్ గా డ్రామాను నడిపిన దర్శకుడు సినిమా మీద కొంత ఆసక్తి రేకెత్తించగలిగాడు. కానీ మొదట్లో హీరోయిన్ స్ప్లిట్ పర్సనాలిటీ సమస్య మీద కొన్ని సీన్లు ఫన్నీగా అనిపించినా.. ఆ తర్వాత మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ అంటూ సమస్యను పెద్దది చేశాక తెర మీద హీరోకే కాదు.. చూసే ప్రేక్షకులకు కూడా కళ్లు బైర్లు కమ్ముతాయి. ఒక లాజిక్ లేకుండా దర్శకుడు ఈ పాయింట్ ను ఎలా పడితే అలా వంకర్లు తిప్పేశాడు. వేర్వేరు వ్యక్తుల తరహాలో నభా ఏకపాత్రాభినయం చూశాక ఈ సినిమా మీద పూర్తిగా ఆశలు కోల్పోతాం. ఆ సన్నివేశంతోనే సినిమా నవ్వులు పాలైపోయింది. ఏమాత్రం లాజికల్ గా అని పించని సన్నివేశాలు ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడతాయి. ఇక ఈ కథ ఎలా ముగుస్తుందా అని చివరి వరకు కూర్చోవడమే మిగులుతుంది. ముగింపులో ప్రియదర్శి పెర్ఫామెన్స్ మినహాయిస్తే చెప్పుకోవడానికి ఏమీ లేదు. హీరోయిన్ ఫ్లాష్ బ్యాక్ వ్యవహారమంతా అనాసక్తికరంగా ఉండి ప్రేక్షకుల్లో కాస్తయినా ఎగ్జైట్మెంట్ కలిగించదు. మొత్తంగా చూస్తే 'డార్లింగ్' సినిమాలో చెప్పుకోదగ్గ విశేషాలు ఏమీ లేవు. దీన్నొక వ్యర్థ ప్రయత్నంగా చెప్పొచ్చు.

క్రీడా వాయిస్

## ఒలింపిక్స్‌లో సత్తా చాటినా నాల్గోస్థానంతో సరి




ఒలింపిక్స్ చరిత్రలో భారత అథ్లెట్లు పతకానికి చేరువగా వచ్చి నాల్గోస్థానం సరిపుచ్చుకొన్న అథ్లెట్ల ఆవేదన వర్ణణాతీతం. మెల్‌బోర్న్(1956) నుంచి టోక్యో 2020 ఒలింపిక్స్ వరకు ఎందరో ఆథ్లెట్లు ఆ ఆవేదనతోనే క్రీడలకు స్వస్తి పలికారు. ఈ వరుసలో నెవెల్లె డిసౌజా(ఫుట్‌బాల్) ముందుండగా.. భారత మహిళల హాకీ జట్టు చివర్లో ఉన్నారు.

మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు అప్రతిహాత విజయాలతో నాకౌట్ దశకు చేరింది. క్వార్టర్‌ఫైనల్లో ఏకంగా ఆతిథ్య ఆస్ట్రేలియాపై 42గోల్స్‌తో సంచలన విజయం సాధించిన సెమీస్‌కు చేరింది. ఆస్ట్రేలియాపై డిసౌజా హ్యాట్రిక్ గోల్స్‌తో మెరిసి భారతజట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. అదే ఊపులో సెమీస్‌లో గెలిస్తే పతకం ఖాయం అనుకున్న దశలో అనూహ్యంగా యుగోస్లేవియా చేతిలో 41గోల్స్‌తో ఓటమిపాలయ్యారు. ఈ క్రమంలోనే కాంస్య పతక పోటీలోనూ బల్గేరియా చేతిలో 30తో ఓడింది. పతకానికి దూరంగా నిలిచిపోయారు. ఆ తర్వాత ఒలింపిక్స్‌లో భారత ఫుట్‌బాల్ శకం దాదాపు ముగిసిపోయింది.

1960 రోమ్ ఒలింపిక్స్..

భారత లెజెండ్ అథ్లెట్ మిల్కా సింగ్ 400మీ. పరుగులో ఫైనల్లోకి దూసుకొచ్చాడు. 'ది ఫ్లైయింగ్ సిక్'గా పేరుగాంచిన మిల్కా సింగ్ ఫైనల్లో 0.01సెకన్ల వ్యత్యాసంతో నాల్గోస్థానానికే పరిమితమయ్యాడు. ఫైనల్లో మిల్కా సింగ్ 45.73సెకన్లలో గమ్యానికి చేరాడు. ఈ రికార్డు 60ఏళ్లుగా పదిలంగా ఉంది. ఈ రికార్డు 2019లో మహ్మద్ అనాస్ యహియా(45.21సెకన్లు) బ్రేక్ చేశాడు.

1980 మాస్కో ఒలింపిక్స్..

ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి కారణంగా 1980 మాస్కో ఒలింపిక్స్‌ను గ్రేట్ బ్రిటన్ బారుకాట్ చేసింది. దీంతో భారత మహిళల హాకీ జట్టుకు ఆ ఒలింపిక్స్‌లో ఆడే ఛాన్స్ దక్కింది. ఒక ఒలింపిక్స్‌లో భారత మహిళల హాకీ జట్టు ప్రాతినిధ్యం వహించడం అదే తొలిసారి. ఆ ఒలింపిక్స్‌లో భారత జట్టు జింబాబ్వే, చెక్ రిపబ్లిక్‌లపై గెలిచి సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో గెలిస్తే పతకం ఖాయం అనుకున్న దశలో 1-3తో సోవియట్ రష్యా చేతిలో ఓడింది.

1984 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్..

మిల్కా సింగ్ తర్వాత రన్నింగ్‌లో అంతటి పేరు ప్రఖ్యాతులు సంపాదించింది పిటి ఉష మాత్రమే. 1984 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో పిటి ఉష 400మీ. హార్డిల్స్‌లో ప్రాతినిధ్యం వహించి ఫైనల్‌కు చేరింది. ఫైనల్లోనూ 1/100 సెకన్ల తేడాతో కాంస్య పతకాన్ని చేజార్చుకుంది. రొమేనియా రన్నర్ క్రిస్టినా కొజకర్రుకు కాంస్య పతకం దక్కింది. ఆ తర్వాతి ఒలింపిక్స్‌లో ఈ క్రీడాంశంలో మరో భారత అథ్లెట్ ఫైనల్‌కు చేరిన దాఖలాలు లేవు. రేపటి పత్రికలో 2000 నుంచి 2024వరకు.

# దీప్తి స్పిన్ మాయాజాలం

## పాకిస్తాన్‌పై ఏడు వికెట్ల తేడాతో టీమిండియా గెలుపు.. మహిళల ఆసియాకప్




**దంబుల్లా :** శ్రీలంక వేదికగా జరుగుతున్న ఆసియాకప్‌లో భారత మహిళలజట్టు బోణీ కొట్టింది. గ్రూప్‌ఎ శుక్రవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 7వికెట్ల తేడాతో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత స్పిన్నర్ దీప్తి శర్మ(3/20)కి తోడు రేణుకా సింగ్ (2/14), పూజా వస్త్రాకర్(2/31), శ్రేయాంక(2/14) రాణించడంతో పాకిస్తాన్ జట్టును కేవలం 108పరుగులకే పరిమితం చేసింది. ఆ లక్ష్యాన్ని భారత్ 14.1ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి సునాయాసంగా గెలిచింది. ఛేదనలో భాగంగా టీమిండియా ఓపెనర్లు షెఫాలీ వర్మ(40బీ 29బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్), మంధాన(45బీ 31బంతుల్లో 9ఫోర్లు) తొలి వికెట్‌కు 9.1ఓవర్లలో 85పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత హేమలత(14) స్వల్ప స్కోర్‌కే ఔటైనా.. హర్మన్‌ప్రీత్(5), రోడ్రిగ్స్(3) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. టాస్ ఓడి బౌలింగ్‌కు వచ్చిన భారత్ పేసర్ పూజా వస్త్రాకర్ ఆదిలోనే బ్రేక్ ఇచ్చింది. గుల్ ఫెరొజా(5)ను ఔట్‌చేసి వికెట్ల వేట మొదలెట్టింది. ఆ తర్వాత బౌన్సర్‌తో మునీబా అలీ(11)ను బోల్తా కొట్టించి పాక్‌ను కష్టాల్లో పడేసింది. దాంతో, పాక్ 26 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లేలోనే రెండు వికెట్లు తీసిన పూజా పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. ఆ దశలో సిద్రా అమీన్(25), ఆఖర్లో ఫాతిమా సనా ఫాతిమా(22 నాటౌట్) దూకుడుగా ఆడారు. 20వ ఓవర్ రెండో బంతికి సదియా ఇక్బాల్(0)ను శ్రేయాంక పాటిల్ బౌల్డ్ చేయడంతో పాకిస్తాన్ ఇన్నింగ్స్ ముగిసింది. చివర్లో సనా ఫాతిమా పోరాటంతో పాక్ స్కోర్ ఆ మాత్రం రన్స్ చేయగలిగింది. రాధా యాదవ్ వేసిన 19వ ఓవర్‌లో సనా రెండు భారీ సిక్సర్లు బాదింది. దాంతో, పాక్ స్కోర్ సెంచరీ మార్క్ దాటింది. చెలరేగడంతో పాకిస్తాన్ 108 పరుగులకే ఆలౌటయ్యింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మకు లభించగా.. రేపు యుఏఇతో భారత్ తలపడనుంది.

నేపాల్ అలవోకగా..

మహిళల ఆసియా కప్‌లో నేపాల్ జట్టు బోణీ కొట్టింది. ప్రారంభ మ్యాచ్‌లో యుఎఇ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. యుఎఇ నిర్దేశించిన 116పరుగుల లక్ష్యాన్ని నేపాల్ జట్టు 16.1ఓవర్లలోనే పూర్తిచేసింది. నేపాల్ 39 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ సీతా రనమగర్ (7) స్వల్ప స్కోర్‌కే ఔటైనా మరో ఓపెనర్ సంజనా ఖడ్కా(72నాటౌట్) అర్ధసెంచరీతో చెలరేగింది. యూఏఈ బౌలర్లను ఉతికేస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. అయితే.. మరో ఎండ్‌లో వచ్చిన వాళ్లు వచ్చినట్టే పెవిలియన్ చేరగా.. పూజా మహతో(7 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చింది. తొలుత నేపాల్ బౌలర్ల ధాటికి టాపార్డర్ కుప్పకూలినా.. కుశి శర్మ(36), కవిశ ఎగొడగె(22)లు రాణించారు. ఓపెనర్ ఈషా(10), మిడిలార్డర్‌లో సమీర(13) ఆదుకోవడంతో యుఎఇ జట్టు 20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 115పరుగులు చేసింది. సంజనకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

స్కోర్‌బోర్డు :

పాకిస్తాన్ మహిళల ఇన్నింగ్స్: ఫరోజా (సి)హర్మన్‌ప్రీత్ (బి)పూజ వస్త్రాకర్ 5, మునీబా అలి (సి)రోడ్రిగ్స్ (బి)పూజ వస్త్రాకర్ 11, అమీన్ (సి)రాధా యాదవ్ (బి)రేణుక సింగ్ 25, అలియా రైజ్ (సి)రోడ్రిగ్స్ (బి)శ్రేయాంక పాటిల్ 6, నిదా దార్ (సి)హేమలత (బి)దీప్తి శర్మ 8, తుబా హసన్ (సి)రాధా యాదవ్ (బి)దీప్తి శర్మ 22, జావెద్ (ఎల్‌బి)రేణుకా సింగ్ 0, ఫాతిమా సనా (నాటౌట్) 22, అరుబ్ షా (రనౌట్) రాధా యాదవ్ 2, నిష్రా సంధు (సి)రీచా (బి)దీప్తి 0, సదియా ఇక్బాల్ (బి)శ్రేయాంక పాటిల్ 0, అదనం 7. (19.2ఓవర్లలో ఆలౌట్) 108పరుగులు.

వికెట్ల పతనం: 1/9, 2/26, 3/41, 4/59, 5/61, 6/61, 7/92, 8/94, 9/94, 10/108

బౌలింగ్: రేణుకా సింగ్ 4-0-14-2, పూజ వస్త్రాకర్ 4-0-31-2, దీప్తి శర్మ 4-0-20-3, రాధా యాదవ్ 4-0-26-0, శ్రేయాంక పాటిల్ 3.2-0-14-2.

భారత మహిళల ఇన్నింగ్స్: షెఫాలీ వర్మ (బి)సైదా అరోబ్ 40, మంధాన (సి)రైజ్ (బి)సైదా అరోబ్ 48, హేమలత (సి)తుబా హసన్ (బి)సన్రా సంధు 14, హర్మన్‌ప్రీత్ కౌర్ (నాటౌట్) 5, రోడ్రిగ్స్ (నాటౌట్) 3, అదనం 2. (14.1ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 109పరుగులు.

వికెట్ల పతనం: 1/85, 2/100, 3/102

బౌలింగ్: సదియా ఇక్బాల్ 2.1-0-18-0, ఫాతిమా సనా 2-0-15-0, నిదా ధార్ 1-0-10-0, తుబా హసన్ 2-0-36-0, నిష్రా సద్ధు 4-0-20-1, సైదా అరోబ్ 3-0-9-2.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com